బిఆర్ఎస్ ఫేల్ ఖతం అని తెలుసు



2లో

PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నివాసంలో చోరీ



2లో

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 353 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 07 రూ - 03/- మంగళవారం 17 డిసెంబర్ 2024

## ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ ప్రతిభతో 'తబలా వాయిద్యం విశ్వవ్యాప్తం'

● జాకీర్ హుస్సేన్‌కు ప్రధాని మోదీ సంతాపం



**న్యూఢిల్లీ,డిసెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** తబలా విద్వాంసుడు ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ మృతి పట్ల ప్రధాని మోదీ సంతాపం తెలిపారు. భారత సంప్రదాయ సంగీతంలో విప్లవం తీసుకువచ్చిన ఓ జ్ఞానిగా ఉస్తాద్ జకీర్ హుస్సేన్‌ను గుర్తు చేసుకుంటామన్నారు. ప్రధాని మోదీ తన ట్విట్టర్‌లో స్పందిస్తూ.. లెజెండరీ మ్యాస్ట్రో జకీర్ హుస్సేన్ మృతి బాధకు గురి చేసిందన్నారు. తబలా వాయిద్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన సంగీత కళాకారుడు అని పేర్కొన్నారు. తన తబలా మ్యూజిక్‌తో లక్షలాది మంది అభిమానుల్ని ఆకట్టుకున్నట్లు చెప్పారు. భారతీయ క్లాసికల్ సంప్రదాయాలను.. గ్లోబల్ మ్యూజిక్ తో సమ్మిళితం చేసి.. సాంస్కృతిక ఐకమత్యాన్ని ప్రదర్శించినట్లు తెలిపారు. జాకీర్ హుస్సేన్ ఇచ్చిన ప్రదర్శనలు.. రసభరితమైన బాణీలు.. రాబోయే తరాలకు చెందిన మ్యూజిక్ లవర్స్‌ను ప్రేరేపిస్తూనే ఉంటాయన్నారు. జాకీర్ కుటుంబసభ్యులు, స్నేహితులు, ప్రపంచ సంగీత లోకానికి సంతాపం చెబుతున్నట్లు మోదీ తన ట్వీట్‌లో వెల్లడించారు.

# నేడు లోక్‌సభ ముందుకు జమిలి బిల్లు

● సభలో ప్రవేశ పెట్టనున్న న్యాయశాఖ మంత్రి

● అనంతరం జెపిసికి పంపేందుకు సిద్ధం




**న్యూఢిల్లీ,డిసెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణకు సంబంధించి రూపొందించిన రెండు కీలక బిల్లులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఒకే దేశం–ఒకే ఎన్నిక లక్ష్యంతో దేశమంతా ఒకేసారి నిర్వహించే జమిలి ఎన్నికలపై లోక్‌సభలో బిల్లులను ప్రవేశపెట్టేందుకు కేంద్రం సిద్ధమైనట్లు తెలిసింది. మంగళవారం లోక్‌సభలో ఈ బిల్లులను ప్రవేశ పెట్టనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తాజాగా వెల్లడించాయి. కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ 129వ రాజ్యాంగ సవరణ బిల్లు కింద జమిలి బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు తెలిపాయి. ఆ తర్వాత దీనిని చర్చ కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపనున్నారు. వాస్తవానికి రాజ్యాంగ (129వ సవరణ) బిల్లు, కేంద్ర పాలిత ప్రాంత చట్టాల సవరణ బిల్లును సోమవారం సభలో ప్రవేశ పెట్టనున్నట్లు ముందుగా వార్తలు వచ్చాయి. అయితే తాజాగా రివైజ్ చేసిన లోక్‌సభ బిజినెస్ జాబితాలో వీటిని తొలగించారు. లోక్‌సభ కార్యదర్శి విడుదల చేసిన రివైజ్డ్ జాబితాలో సోమవారం ఈ రెండు బిల్లులకు సంబంధించిన అజెండాను పెట్టలేదు. దీంతో ఈ బిల్లులు నేడు వివరాలు 2లో

## కొత్తగా 10 లక్షల రేషన్ కార్డులు

● 31 లక్షల మందికి ప్రయోజనం
● శాసన మండలిలో మంత్రి ఉత్తమ్ ప్రకటన



**హైదరాబాద్,16 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ అంచనా ప్రకారం.. కొత్తగా పది లక్షల కొత్త రేషన్ కార్డుల మంజూరు ఉండవచ్చని.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. తద్వారా 31 లక్షల మందికి ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. కొత్త రేషన్ కార్డుల మంజూరికి ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వేను కుడా ఆధారం చేసుకుంటా మన్నారు. కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరీతో.. ప్రభు త్వంపై అదనంగా రూ.956 కోట్ల భారం పడు తుందన్నారు. ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డుల స్థానంలో స్మార్ట్ కార్డులను జారీ చెయ్యబో తున్న ట్లు ఉత్తమ్ వెల్లడించారు ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డులలో అదనపు పేర్ల నమోదుకు.. మీ సేవ కేంద్రం ద్వారా గడిచిన పదేళ్లుగా వచ్చిన 18 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు వివరాలు 2లో



## జాబ్ క్యాలెండర్ ప్రకారమే నోటిఫికేషన్లు

● ఉద్యోగాల ఖాళీల అంచనా వేసి టీజీపీఎస్సీ ద్వారా పరీక్షలు : డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**హైదరాబాద్,డిసెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో ఉద్యోగాలకు సంబంధించిన నోటిఫికేషన్లు జాబ్ కేలండర్ ఆధారంగా ఉంటాయని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఉద్యోగాల ఖాళీలు అంచనా వేసి టీజీపీఎస్సీ ద్వారా పరీక్షలను నిర్వహిస్తామన్నారు. ప్రశ్నపత్రాల లీక్, మాల్ ప్రాక్టీస్ జరుగకుండా పారదర్శకంగా పరీక్షల నిర్వహణ చేప డుతున్నామని తెలిపారు. శాసన మండలిలో ఆయన మా ట్లాడారు. ఉద్యోగాల భర్తీ కోసమే జాబ్ వివరాలు 2లో

## హైదరాబాద్‌లో పడిపోతున్న ఉష్ణోగ్రతలు

● గతంల ఎన్నడూ లేనంతగా 7.1 డిగ్రీలుగా నమోదు



**హైదరాబాద్,16 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్‌లో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. గత ఆరేండ్లలో ఎన్నడూ లేనంతంగా కనిష్టానికి పడిపోయాయి. హెచ్‌సీయూ, మౌలాలీలో అత్యల్పంగా 7.1 డిగ్రీలు, బీహెచ్ఈఎల్‌లో 7.4, రాజేంద్రనగర్‌లో 8.2, గచ్చిబౌలి 9.3, వెస్ట్ మారేడుపల్లి 9.9, కుత్బుల్లాపూర్, మచ్చబొల్లారం వివరాలు 2లో

## ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న కాంగ్రెస్

● రుణాలపై తప్పులు నివేదిక సమర్పించిన కాంగ్రెస్ ● రూ.3.89 లక్షల కోట్లు ఉందని ఆర్‌బిఐ చెబితే రూ.7 లక్షల చూపి తప్పుదోవ
● విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్,డిసెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం తమ రాజకీయ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్‌పై తప్పుడు నివేదికలు వెల్లడించిందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఆర్థిక మంత్రి ప్రసంగం పూర్తిగా అవాస్తవమని "హ్యాండ్ బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్ ఆన్ ఇండియన్ స్టేట్స్" పేరుతో ఆర్బీఐ విడుదల చేసిన నివేదికలో నిరూపితమైందని కేటీఆర్ అన్నారు. 2014–15లో తెలంగాణ మొత్తం రుణాలు రూ.72 వేల 658 కోట్లు ఉండగా, 2024 మార్చి నాటికి ఈ రుణాల మొత్తం రూ. 3,89, 673 కోట్లకు చేరిందని ఆర్‌బీఐ వెల్లడించిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రివిలేజ్ మోషన్ ఇచ్చిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ అప్పులు కేవలం రూ.3.89 లక్షల కోట్లు అని ఆర్బీఐ నివేదికలో స్పష్టం చేస్తే.. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం రూ.7లక్షల కోట్లు అంటూ తప్పుదోవ పట్టిస్తుందని విమర్శించారు. రాష్ట్ర అప్పులపై ఆర్థిక మంత్రి ఉద్దేశపూర్వకంగానే తప్పుడు సమాచారమిచ్చి, గత బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రతిష్ఠకు భంగం కలిగించారని అన్నారు. అందుకే తెలంగాణ శాసనసభ కార్య విధాన మరియు కార్యక్రమ నిర్వహణ నియమావళిలోని 168 (1) నిబంధన ప్రకారం బీఆర్ఎస్ శాసనసభా పక్షం తరఫున ఆర్థిక మంత్రిపై సభా హక్కుల ఉల్లంఘన నోటీసులు ఇస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్యేల హక్కులకు భంగం కలిగించేలా వ్యవహరిస్తున్న అంశంలోనూ సభా హక్కుల నోటీసులు ఇచ్చామని తెలిపారు. లగచర్ల వంటి బాధాకరమైన వివరాలు 2లో

## వచ్చే ఎన్నికల్లో బీజేపీకి ఓటేయొద్దు : ఢిల్లీ సీఎం అతిషి




**న్యూఢిల్లీ,డిసెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** వచ్చే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి ఓటేయొద్దని అక్కడి ఓటర్లకు పిలుపునిచ్చారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న అతిషి.. సల్వార్ కమీజ్, శాలువా, రూ.500 మీ ఐదేళ్ల అవసరాలను తీర్చలేవని ప్రజలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఎన్నికలప్పుడు బీజేపీ ఇచ్చే వాటి కోసం ఆశపడొద్దని అతిషి సూచించారు. అర్వింద్ కేజ్రీవాల్ ఆలోచనల నుంచి వచ్చిన ఉచిత కరెంట్, ఉచిత తాగునీరు, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మొహల్లా క్లినిక్‌లలో ఉచిత వైద్యం లాంటి మీ ఐదేళ్ల అవసరాలను తీర్చగలుగుతాయని చెప్పారు. ఢిల్లీలో పేదల కోసం పనిచేసే నాయకుడు అర్వింద్ కేజ్రీవాల్ ఒక్కరేనని అతిషి అన్నారు. కాబట్టి పేదలు బీజేపీ నాయకులతో చాలా జాగ్రత్తగా ఉండాలని అతిషి చెప్పారు. ఎందుకంటే బీజేపీ నాయకులు అభివృద్ధి పేరుతో పేదల ఆవాసాలను ధ్వంసం చేస్తారని, పేదల ఓట్లను తొలగిస్తారని వ్యాఖ్యానించారు. ఢిల్లీలో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అధికార ఆప్, ప్రతిపక్ష బీజేపీ నేతలు ఇప్పటి నుంచే వ్యూహాలకు పదును పెడుతున్నారు.

## పంచాయితీలకు బిల్లుల చెల్లింపు

- అసెంబ్లీలో వాడీవేడిగా చర్చ
- ప్రభుత్వం తీరుకు నిరసనగా బిఆర్ఎస్ వాకౌట్
- బకాయిల రాష్ట్రమితి అంటూ సీతక్క కౌంటర్



**హైదరాబాద్,డిసెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** అసెంబ్లీ సమావేశాల్లో గ్రామ పంచాయతీలకు చెల్లించాల్సిన బకాయిల విషయంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య వాడి వేడిగా చర్చ జరిగింది. రాష్ట్రంలో బడా కాంట్రాక్టర్లకు మాత్రం బిల్లులు విడుదల చేస్తున్నారని..కానీ సర్పంచులను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. రూ.691 కోట్ల బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని హరీశ్ రావు వివరాలు 2లో

PCW తెలుగు దినపత్రిక
మంగళవారం 17 డిసెంబర్ 2024

## జాబ్ క్యాలెండర్ ప్రకారమే నోటిఫికేషన్లు

(మొదటి పేజీ తరువాయి)

క్యాలెండర్ ప్రకటించామని దశలవారీగా భర్తీ చేస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టుల్లో నియామకాలు చేపడతామన్నారు. కాగా, 'అదిగో జాబ్ క్యాలెండర్.. ఇదిగో జాబ్ క్యాలెండర్' అంటూ నిరుద్యోగులను ఊరించిన రేవంత్‌రెడ్డి సర్కారు, ఈ ఏడాది ఆగస్టు 3న గత అసెంబ్లీ సమావేశాల ఖాళీల వివరాల్లేని.. నోటిఫికేషన్, పరీక్షల తేదీల్లేని జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించి ఉసూరుమనిపించింది. జాబ్ క్యాలెండర్‌లో మొత్తం 20 రకాల షెడ్యూళ్లను ప్రకటించగా వీటిలో అర్హత పరీక్ష అయిన టెట్ రెండు సార్లు ఉన్నది. మిగతా 18లో గ్రూప్-1, 2, 3 నోటిఫికేషన్లు గతంలో జారీ అయినవే కావడం గమనార్హం. పరీక్షలు మాత్రమే నిర్వహించాల్సి ఉన్న వీటిని కూడా కొత్త జాబ్ క్యాలెండర్‌లో ప్రకటించి కాంగ్రెస్ సర్కారు తన ఖాతాలో వేసుకున్నది. యూపీఎస్సీ ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తుంది. నోటిఫికేషన్ తేదీ, దరఖాస్తు గడువు, రాత పరీక్ష తేదీ లాంటి పూర్తి వివరాలు అందులో పొందుపరుస్తుంది. కానీ రేవంత్ సర్కారు ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌లో ఇవేవీ లేవు. కేవలం ఫలానా నెలలో నోటిఫికేషన్ ఇస్తాం.. ఫలానా నెలలో పరీక్ష నిర్వహిస్తామన్న వివరాలు మాత్రమే ప్రకటించారు.

## హైదరాబాద్‌లో పడిపోతున్న ఉష్ణోగ్రతలు

(మొదటి పేజీ తరువాయి)

10.2, శివరాంపల్లి 10.3, జీడిమెట్ల 11.4, బాలానగర్ 11.5, పటాన్‌చెరు 11.7, షాపూర్‌నగర్ 11.7, లింగంపల్లి 11.8, బోయిన్‌పల్లి 11.9, బేగంపేట 12, ఆసిఫ్‌నగర్ 12, నేరేడ్‌మెట్ 12.1, లంగర్‌హౌస్ 12.2, మోండా మార్కెట్ 12.4, చందానగర్ 12.7, షేక్‌పేట 12.8, మాదాపూర్ 12.8, ముషీరాబాద్ 12.9, చాంద్రాయణగుట్ట 13, కూకట్‌పల్లి 13.1, గోల్కొండ 13.2, సఫిల్‌గూడ, హయత్‌నగర్ 13.3, ఉప్పల్ 13.4, మల్లాపూర్ 13.5, ఆదర్శనగర్ 13.5, తిరుమలగిరి, చర్లపల్లి 13.6 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రాష్ట్రంలోనే అతితక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్ జిల్లా బేలాలో 6.3 డిగ్రీలు రికార్డయ్యాయి. నిర్మల్ జిల్లా తాంద్రలో 6.3, ఆదిలాబాద్ జిల్లా పోచర 6.4, జైనాథ్ 6.5, అర్లి (టీ) 6.6, చాప్రాల్ 6.6, సంగారెడ్డి జిల్లా సత్వార్ 6.6, వికారాబాద్‌లోని బంట్వారం 6.7, సంగారెడ్డిలోని న్యాల్కల్‌లో 6.7, ఎలిమినేడు, రాచలూరు (రంగారెడ్డి) 6.7, సిర్పూర్ యూ (ఆసిఫాబాద్) 6.7, చందనపల్లి (రంగారెడ్డి) 6.7, కోహీర్ (సంగారెడ్డి) 6.7, మర్పల్లి (వికారాబాద్) 6.8, వికారాబాద్ జిల్లాలోని నగరం (టీ), మన్నెగూడలో 6.8, నల్లవెల్లి (సంగారెడ్డి) 6.8, పోతరరెడ్డిపేట (సిద్దిపేట) 6.9, జహీరాబాద్ (సంగారెడ్డి) 6.9, మెనూర్ (కామారెడ్డి) 6.9, రాఘవపేట (జగిత్యాల) 7.3, కెరమెరి (ఆసిఫాబాద్) 7.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉత్తరాది నుంచి ఈదురుగాలులు, శీతల పవనాలు వీస్తుండటంతో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. దీంతో ప్రజలు బయటకు రావడానికి జంకుతున్నారు.

## నెహ్రూ లేఖలను మాకు అప్పగించండి

**● రాహుల్ గాంధీకి కేంద్ర ప్రభుత్వం లేఖ**

**న్యూఢిల్లీ,డిసెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ రాసిన లేఖల విషయంపై కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి కేంద్ర ప్రభుత్వం లేఖ రాసింది. నెహ్రూ రాసిన లేఖలను తిరిగి అప్పగించాలని ప్రధానమంత్రి సంగ్రహాలయం కోరింది. 2008లో ఆ లేఖలను సోనియా గాంధీ తీసుకెళ్లినట్లు పేర్కొంది. వాటిని తిరిగి అప్పగించే విషయంలో సహకరించాలని లేఖలో విజ్ఞప్తి చేసింది. చరిత్రక ప్రాముఖ్యత కలిగిన నెహ్రూ లేఖలను జవహర్‌లాల్ నెహ్రూ మెమోరియల్ 1971లో నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీకి అప్పగించింది. అయితే 2008లో యూపీఏ ప్రభుత్వ హయాంలో ఆ లేఖలను సోనియా గాంధీకి పంపారు. అప్పటి నుంచి అవి సోనియా వద్దే ఉన్నాయి. ఆ లేఖలను తిరిగి అప్పగించాలని ఈ ఏడాది సెప్టెంబర్‌లోనే ప్రధాన మంత్రి లైబ్రరీ కోరింది. దీనిపై స్పందించకపోవడంతో రాహుల్ గాంధీకి డిసెంబర్ 10న మరోసారి లేఖ రాసింది. కనీసం ఫొటో కాపీలు లేదా డిజిటల్ కాపీలైనా అందజేయాలని అందులో కోరింది.

## మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నివాసంలో చోరీ

**హైదరాబాద్,డిసెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నివాసంలో భారీ దొంగతనం జరిగింది. జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలోకి కొంతమంది దుండగులు చొరబడి దొంగతనానికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఇంట్లో ఉన్న 7.5 లక్షల రూపాయల నగదును దుండగులు చోరీ చేసినట్లు సమాచారం. ఆదివారం రాత్రి ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న జైపాల్ యాదవ్ ఫిలిం నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆయన నివాసానికి వెళ్లి పరిశీలించారు. ఈ ఘటనపై విచార చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.




## నేడు లోక్‌సభ ముందుకు జమిలి బిల్లు

(మొదటి పేజీ తరువాయి)

సభ ముందుకు రాలేదు. మంగళవారం ఈ బిల్లులు లోక్షభ ముందుకు రానున్నట్లు ప్రభుత్వ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్‌సభకు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలను నిర్వహించడమే జమిలి ఎన్నికల ప్రధాన ఉద్దేశం. వాస్తవానికి మన దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ కొత్తదేమీ కాదు. 1952లో తొలి సాధారణ ఎన్నికలు మొదలుకొని, 1967 వరకు లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు చాలావరకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే అనంతర కాలంలో సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడకపోవడం, గడువుకు ముందే పలు రాష్ట్రాల శాసనసభలను బర్తరఫ్ చేయడం తదితర కారణాలతో జమిలి ఎన్నికలు పట్టాలు తప్పాయి. దీంతో లోక్‌సభ, అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు జరపడం మొదలైంది. ఈ క్రమంలో మోదీ అధికారంలోకి వచ్చిన తరవాత లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికల నిర్వహణకు ఉద్దేశించిన 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' ప్రణాళికకు శ్రీకారం చుట్టారు. ఎట్టకేలకు పార్లమెంట్ ముందుకు ఈ బిల్లు రానుంది. దీనికోసం ప్రతిపాదించిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లు సహా మరో బిల్లును కేంద్రం మంగళవారం లోక్‌సభ లో ప్రవేశపెట్టనుంది. జమిలి ఎన్నికల నిర్వహణపై అనేక అనుమానాలు నెలకొన్నవేళ దీనిపై విస్తృత సంప్రదింపుల కోసం బిల్లులను జాయింట్ పార్లమెంటరీ కమిటీ (ఏఖఅ)కి పంపించాలని స్పీకర్ ఓం బిర్లాను కేంద్రమంత్రి అభ్యర్థించనున్నారు. అనంతరం దీనిపై ప్యానెల్ కమిటీ ఏర్పాటుకు సభ్యులను ప్రతిపాదించాలని సభాపతి పార్టీలను కోరనున్నారు. సాయంత్రానికి కమిటీ సభ్యులను ప్రకటించే అవకాశం ఉంది. పార్లమెంట్‌లో పార్టీల సంఖ్యాబలం ఆధారంగా కమిటీలో వారికి చోటు దక్కుతుంది. అంటే అతిపెద్ద పార్టీ అయిన భాజపా నుంచి ఒక ఎంపీ కమిటీ ఛైర్మన్‌గా ఉంటారు. తొలుత ఈ ప్రతిపాదిత కమిటీకి 90 రోజుల సమయం కేటాయిస్తారు. అవసరాన్ని బట్టి ఆ తర్వాత దాన్ని పొడిగిస్తారు. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలతో పాటే స్థానిక సంస్థల ఎన్నికలనూ నిర్వహించాలని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆధ్వర్యంలోని కమిటీ ప్రభుత్వానికి సిఫార్సు చేసిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో జమిలి ప్రణాళికకు ఇటీవల కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. స్థానిక సంస్థల ఎన్నికల విషయాన్ని ప్రస్తుతానికి పక్కనబెట్టి.. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల కోసం రూపొందించిన రెండు బిల్లులను కేంద్ర కేబినెట్ ఈనెల 12న ఆమోదించింది. వీటిని ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే లోక్‌సభ ముందుకుతీసుకురావాలని కేంద్రం కృతనిశ్చయంతో ఉంది. ప్రస్తుత శీతాకాల సమావేశాలు ఈనెల 20తో ముగియనున్నాయి.

## కొత్తగా 10 లక్షల రేషన్ కార్డులు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గ ఉపసంఘం నియమించారని చెప్పారు. తనను ఛైర్మన్‌గా, సహచర మంత్రులు దామోదరం రాజనరసింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు సభ్యులుగా ఉన్నారని వెల్లడించారు. ఈ ఉప సంఘం పలుమార్లు సమావేశమై.. సిఫారసులను కేబినెట్ ఆమోదం కోసం పంపించినట్లు తెలిపారుతెల్ల రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియలో సుప్రీంకోర్టుకు సక్సేనా కమిటీ సమర్పించిన సిఫారసులను పరిగణనలోకి తీసుకున్నట్లు ఉత్తమ్ చెప్పారు. అంతే గాకుండా రాష్ట్రంలోని శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, లోక్‌సభ, రాజ్యసభ సభ్యుల నుండి సేకరించిన సూచనలను కుడా మంత్రివర్గ ఉప సంఘం పరిగణనలోకి తీసుకున్నట్లు ఆయన చెప్పారు. వీటన్నింటినీ అధ్యయనం చేసిన ఉపసంఘం.. కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరికి అర్హతా ప్రమాణాలు నిర్ణయిస్తూ చేసిన సిఫారసులు.. కేబినెట్ ముందుంచినట్లు ఆయన వివరించారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న చౌక ధరల దుకాణాల డీలర్ల భర్తీ ప్రక్రియను చేబడతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. కొత్తగా ఏర్పడ్డ గ్రామ పంచాయతీలతో పాటు తాండాలలో కుడా చౌక ధరల దుకాణాల ఏర్పాటు చేస్తామన్నారు. చౌక ధరల దుకాణాల ద్వారా ఇప్పటి వరకు పంపిణీ చేస్తున్న దొడ్డు రకం బియ్యాన్ని ప్రజలెవ్వరు వినియోగించక పోవడంతో.. దారి మళ్లుతున్న వాస్తవాన్ని ప్రభుత్వం గుర్తించిందన్నారు. అందుకే తెల్ల రేషన్ కార్డు దారులందరికి ఇకపై సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు స్పష్టం చేశారు.తెలంగాణా రాష్ట్రం ఏర్పాటుకు ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణా ప్రాంతంలో.. 91 లక్షల 68 వేల 231 రేషన్ కార్డులు ఉండేవన్నారు. మొత్తం లబ్ధి దారుల సంఖ్య 3.38 కోట్లని ఆయన సభకు వివరించారు. తెలంగాణ ఆవిర్భావం అనంతరం ఇక్కడి నుండి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు తమ తమ ప్రాంతాలకు తిరిగి వెళ్లారని.. 2 లక్షల 46 వేల 324 రేషన్ కార్డులు రద్దు అయినట్లు ఉత్తమ్ వెల్లడించారు. తెలంగాణా ఏర్పడ్డాక 2.7 కోట్ల లబ్ధిదారులకు గాను మొత్తం 89 లక్షల 21 వేల 907 తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయన్నారు.


## ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

సంఘటన జరిగినప్పుడు, టూరిజంపైన అసెంబ్లీలో చర్చ పెట్టడం ప్రభుత్వ ప్రాధాన్యతలకు అద్దం పడుతుందని కేటీఆర్ విమర్శించారు. లగచర్ల అంశంపై శాసనసభలో చర్చించాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశామని తెలిపారు. అసలైన అప్పులతో రాష్ట్ర ప్రభుత్వం సవరణ స్టేట్‌మెంట్ ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. సవరణ ఇవ్వని పక్షంలో సభా హక్కుల ఉల్లంఘన తీర్మానాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని కోరారు. గతంలో తానే స్వయంగా అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డిపై ఇచ్చిన ప్రివిలేజ్ మోషన్‌ను అప్పటి స్పీకర్ మనోహర్ అంగీకరించారని గుర్తుచేశారు. దానిపై అప్పుడు సభలో చర్చ జరిగిందని పేర్కొన్నారు. గతంలో ఉన్న పద్ధతులు, సాంప్రదాయాలకు అనుగుణంగా ప్రివిలేజ్ మోషన్ కు అనుమతి ఇవ్వాలని స్పీకర్‌ను విజ్ఞప్తి చేశామని తెలిపారు. గతంలో ఉన్నటువంటి సాంప్రదాయాలను పరిగణలోకి తీసుకుని సభా హక్కుల ఉల్లంఘన తీర్మానానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ శాసనసభలో అనుమతి ఇస్తారని ఆశిస్తున్నానని అన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఇతర కాంగ్రెస్ నేతలు అప్పులపై బయట కూడా అడ్డగోలుగా మాట్లాడుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. 7 లక్షల కోట్ల అప్పు అంటూ లేని అప్పు గురించి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీళ్లు చెబుతున్న అప్పుల లెక్కలు తప్పు కాబట్టి.. ఈ ప్రభుత్వం కడుతున్నామని చెబుతున్న నెలకు 6వేల 500 కోట్ల వడ్డీ లెక్కలు కూడా తప్పే అని స్పష్టం చేశారు. ఏడాదికి కేవలం రూ.22 వేల కోట్ల వడ్డీ మాత్రమే కడుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో అనేక సమస్యలు ఉండగా కేవలం టూరిజంపైనే రాష్ట్ర ప్రభుత్వం చర్చకు స్వీకరించడం బాధాకరమని కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో ఢిల్లీ టూరిజం, జైలు టూరిజం బాగా నడుస్తున్నాయని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు ఢిల్లీకి 100కి పైగా చేసిన పర్యటనలతో ఢిల్లీ టూరిజం బాగా పెరిగిందని విమర్శించారు. మరోవైపు 40 మంది లగచర్ల రైతులను జైలులో పెట్టడం, ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న సోషల్ మీడియా కార్యకర్తల నుంచి మొదలుకొని పార్టీ నాయకులను జైల్లో పెడుతున్న జైలు టూరిజం.. బెయిల్ వచ్చిన తర్వాత కూడా నటులను జైలులో ఉంచుతున్న జైలు టూరిజం.. ప్రభుత్వ పథకాలపై మాట్లాడుతుంటే జైలుకు పంపిస్తామని ముఖ్యమంత్రి చేస్తున్న జైలు టూరిజం.. ఈ విధంగా తెలంగాణలో జైలు టూరిజం బాగా నడుస్తుందని అన్నారు. సర్పంచ్‌ల సమస్యలపై కూడా శాసన సభలో చర్చకు లేవనెత్తామని కేటీఆర్ తెలిపారు. సర్పంచ్‌లకు ఇవ్వాల్సిన రూ.600 కోట్ల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ తరఫున డిమాండ్ చేశామన్నారు. గత నెలలో బడా కాంట్రాక్టర్లకు ఇచ్చిన రూ.1200 కోట్ల నిధుల్లో సగం ఇస్తే.. సర్పంచ్‌ల సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వానికి సూచనలు ఇవ్వాలని స్పీకర్ కు కూడా విజ్ఞప్తి చేశామని నచెప్పారు. లగచర్ల అంశంపై కూడా సభలో చర్చించాలని స్పీకర్‌ను కోరినట్లు కేటీఆర్ తెలిపారు. రైతులను అక్రమంగా జైలులో ఉంచిన కాంగ్రెస్ సర్కార్ తీరుపై రాష్ట్ర ప్రజలు ఆవేదన చెందుతున్నారని పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రభుత్వ వైఖరిని శాసన సభలో తెలియజేయాలని డిమాండ్ చేశారు.

## బిఆర్ఎస్ ఖేల్ ఖతం అని తెలుసు

**● అందుకే కెసిఆర్ సభకు రావడం లేదు: మంత్రి కోమటిరెడ్డి సెటైర్లు**



**హైదరాబాద్,డిసెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఐదుగురు ఉన్నప్పుడు ప్రతిపక్ష నేతగా భట్టి విక్రమార్క రోజూ సభకు వచ్చారని.. 38 మంది ఉన్న బీఆర్ఎస్ నాయకుడు కేసీఆర్ ఎందుకు రావడం లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ముఖ్యమంత్రి కంటే ఎక్కువ విలువ ప్రతిపక్ష నాయకుడికి ఉంటుందన్నారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ ఖతం అవుతుంది అని కేసీఆర్ ముందే తెలుసుకొని సభకు రావడం లేదన్నారు. అసెంబ్లీ లాబీల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మళ్లీ అధికారంలోకి వస్తామన్న నమ్మకం కేసీఆర్‌కు లేదని.. అందుకే అసెంబ్లీ వస్తలేరు అంటూ మంత్రి వ్యాఖ్యానించారు. కొడుకు , అల్లుడు , బిడ్డలను తాము పట్టించుకోమన్నారు. డీలిమిటేషన్‌లో 34 అసెంబ్లీ సీట్లు, 7 ఎంపీ సీట్లు పెరుగుతాయన్నారు. జమిలి డ్రాఫ్ట్ రెడీ అయిందన్నారు. మా సీఎం , మంత్రులు పబ్లిక్‌కి అందుబాటులో ఉంటున్నాము ప్రతిపక్ష హోదా లేకున్నా ఖర్గే, అదిర్ రంజన్ చౌదరి పార్లమెంట్‌కి వెళ్లారన్నారు. బ్జడెట్ సమావేశాల వరకు కొత్త మంత్రివర్గం రెడీ అవుతుందని ఆయన వెల్లడించారు.కాంగ్రెస్‌లో మంత్రి వర్గ విస్తరణలో ఎవరికి పదవులు అనేది ఎవరు చెప్పలేరన్నారు. ఈ విషయం పార్టీ అధిష్ఠానం, సీఎందే తుది నిర్ణయమన్నారు. పాలమూరు నుంచి శ్రీహరికి కచ్చితంగా మంత్రి పదవి.. ఇది మాత్రం చెప్పగలనన్నారు. నల్గొండలో 2018లో భూపాల్ రెడ్డిని వికలాంగుడు అనే సానుభూతితో గెలిపించారంటూ మంత్రి విమర్శించారు. ఇందిరాగాంధీ, ఎన్టీఆర్ ఓడారు.. నేనెంత అంటూ వ్యాఖ్యానించారు. కల్వకుర్తిలో ఎన్టీఆర్ మీద చిత్త రంజన్ ఇంట్లో నుంచి గెలిచారన్నారు. తన మీద గెలిచేందుకు బూర నర్సయ్య రూ.80 కోట్లు ఖర్చు పెట్టారని.. అయినా తానే గెలిచానన్నారు. ప్రతిపక్ష ఎంపీగా ఎన్నో రోడ్ ప్రాజెక్టులు తీసుకొచ్చామన్నారు. గడ్కరీ నిన్న సీఎంకు చెబుతూ.. వెంకన్న నాకు చోటా బాయ్ అన్నారన్నారు.

## హైదరాబాద్ కాంగ్రెస్ సమీక్ష రసాభాస.... మంత్రి పదవి కోసం అంజన్ కుమార్ పట్టు..!

**హైదరాబాద్,డిసెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** గాంధీభవన్‌లో సోమవారం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ఏఐసీసీ తెలంగాణ ఇన్ చార్జ్ దీపాదాస్ మున్షీ నిర్వహించిన సమీక్షా సమావేశం రసాభాసగా ముగిసింది. సికింద్రాబాద్ మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ వ్యాఖ్యతో దీపాదాస్ మున్షీ సమావేశం నుంచి అర్ధంతరంగా వెళ్లిపోయారు. తన కొడుకు అనిల్ కుమార్ యాదవ్‌కు రాజ్యసభ ఇచ్చినంత మాత్రాన తమ కుటుంబానికి మరో పదవికి ఇవ్వకూడదా? అని అంజన్ కుమార్ యాదవ్ నిలదీశారు. తనకు రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రి పదవి ఎందుకు ఇవ్వకూడదని ప్రశ్నించారు.2004, 2009 సార్వత్రిక ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి పార్లమెంటుకు ఎన్నికైన అంజన్ కుమార్ యాదవ్ 2014, 2019 లోక్ సభ ఎన్నికల్లోనూ, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ముషీరాబాద్ స్థానం నుంచి ఓటమి పాలయ్యారు. ఇదిలా ఉంటే అంతకు ముందు దీపాదాస్ మున్షీ మాట్లాడుతూ కార్యకర్తలంతా కలిసికట్టుగా పని చేస్తేనే గ్రేటర్ హైదరాబాద్ నగరంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. డివిజన్ల వారీగా సమావేశాలు నిర్వహించాలని చెప్పారు.

## పంచాయితీలకు బిల్లుల చెల్లింపు

(మొదటి పేజీ తరువాయి)

డిమాండ్ చేశారు. దీనికి మంత్రి సీతక్క కౌంటర్ ఇచ్చారు. గత ప్రభుత్వమే ఈ బకాయిలు చెల్లించాల్సి ఉంటే బాగుండేదని చురకలంటించారు. బిఆర్ఎస్ అంటే బకాయిల రాష్ట్ర సమితిగా మారిందని దుయ్యబట్టారు. సర్పంచ్ ల బకాయిలు తమ ప్రభుత్వానికి బిఆర్ఎస్ వారసత్వంగా ఇచ్చిందని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము అధికారంలో ఉన్నప్పుడు ప్రతి నెలా రూ.274 కోట్లు గ్రామ పంచాయతీలకు ఇచ్చామని హరీశ్ చెప్పారు. అయితే ప్రభుత్వ తీరునకు నిరసనగా బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. సోమవారం ఉదయం మళ్లీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు మాట్లాడుతూ.. సర్పంచుల పెండింగ్ బిల్లులపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రూ. 691 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని.. రాష్ట్రంలో బడా కాంట్రాక్టర్లకు మాత్రం బిల్లులు వస్తున్నాయి విమర్శించారు. ఏడాదిగా బిల్లులు చెల్లించకుండా సర్పంచులను గోస పెడుతున్నారని నిలదీశారు. గవర్నర్, మంత్రులను కలిసి సర్పంచులు మొరపెట్టుకున్నారని.. చలో అసెంబ్లీ చేపడితే నిరసనకారులను అరెస్టు చేశారని చెప్పారు. అయితే, సర్పంచుల పెండింగ్ బిల్లులపై ప్రభుత్వం సరైన సమాధానం ఇవ్వట్లేదని బిఆర్ఎస్ మెంబర్స్ నిరసన తెలుపుతూ..శాసనసభ నుంచి వాకౌట్ చేశారు.

## హైదరాబాద్‌లో ఆగని డ్రగ్స్ దందా

**● మీర్‌పేట్‌లో భారీగా పట్టుబడ్డ డ్రగ్స్**

**హైదరాబాద్,16 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ నార్కోటిక్ అధికారులు డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నా.. హైదరాబాద్‌లో డ్రగ్స్ దందా మాత్రం ఆగడంలేదు. తాజాగా మీర్‌పేట్‌లో భారీగా డ్రగ్స్ పట్టుబడడం కలకలం రేపుతోంది. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మీర్‌పేట్‌లో డ్రగ్స్ విక్రయిస్తున్న ముగ్గురిని అరెస్ట్ చేశారు టాస్క్‌ఫోర్స్ పోలీసులు. వారి నుంచి 53 కేజీల డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ విక్రయానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు పోలీసులు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో భారీగా రక్షణ స్వాధీనం చేసుకున్నారు ఎల్బీనగర్ జోన్ ఎస్‌వోటీ పోలీసులు. మీర్‌పేట్ పోలీసులతో కలిసి సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టారు. ఈ తనిఖీల్లో పెద్ద మొత్తంలో మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నారు నిందుతుల నుంచి కోటి 25 లక్షల రూపాయల విలువచేసే 53.5 కిలోల పప్పీస్ట్రా డ్రగ్ సీజ్ చేశారు రాచకొండ పోలీసులు.రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తెలిపిన వివరాల ప్రకారం ఈజీ మనీ కోసం అలవాటు పడిన నిందితులు నార్కోటిక్ డ్రగ్స్ ను విక్రయించాలని ప్లాన్ చేశారు. ఇందులో భాగంగా రాజస్థాన్‌కు చెందిన మంగీలాల్, బిష్ణోయ్ మంకీలాల్ దాకా రామ్ ముగ్గురు నిందితులు మధ్యప్రదేశ్‌కు చెందిన పింటూ అనే వ్యక్తి నుంచి పప్పీస్ట్రా మాదకద్రవ్యాలని తక్కువ ధరకు కొనుగోలు చేసి హైదరాబాదులో విక్రయిస్తున్నారు. పక్కా సమాచారం తెలుసుకున్న రాచకొండ ఎస్‌వోటీ పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్టు చేశారుఅయితే ఈ మాదకద్రవ్యాలను లారీలు, బస్సులు, ట్రైన్ ద్వారా నగరానికి తీసుకువచ్చి కస్టమర్లకు అమ్ముతున్నారని రాచకొండ సీపీ తెలిపారు 2023లో మంకీలాల్ బిష్ణోయ్‌ను హయత్ నగర్ పోలీసులు డ్రగ్స్ కేసులో అరెస్టు చేసినట్టు సీపీ తెలిపారు. ఇతనిపై పీడీ యాక్ట్ కూడా నమోదు చేస్తామని సీపీ తెలిపారు. కాగా మెయిన్ పెడ్లర్ గా ఉన్న పింటూను పట్టుకోవడం కోసం ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. అంతేకాకుండా మరో ముగ్గురు నగరంలో స్థానిక రిసీవర్సుగా ఉన్నారని, వారిని త్వరలో పట్టుకుంటామని రాచకొండ సీపీ తెలిపారు. అయితే ఈ పప్పీస్ట్రాను పాలు వాటర్, ఛాయ్‌లో కలుపుకుని తాగుతారు. మరోవైపు, ఈ కేసు ఇంకా విచారణలో ఉందని, నిందితులను త్వరలోనే పట్టుకుంటామని రాచకొండ సిపి సుధీర్ బాబు వెల్లడించారు.

## జాతీయ సహాయ పునరుత్పత్తి, సాంకేతికత బోర్డు సభ్యురాలుగా ఏకగ్రీవంగా ఎన్నికైన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య



**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** జాతీయ సహాయ పునరుత్పత్తి, సాంకేతికత బోర్డ్ (National assisted reproductive technology and surrogacy board) సభ్యురాలిగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. లోక్ సభ సభ్యులు ఇరువురు సభ్యులుగా ఉండే ఈ బోర్డుకు ముగ్గురు సభ్యులు నామినేషన్ వేయగా అందులో ఒకరు ఉపసంహరించుకున్నారు. డాక్టర్ కావ్యతో పాటు భార్తీ పార్ధీ కూడా గెలుపొందారు. డాక్టర్ కావ్య ఇప్పటికే ఆరోగ్య మంత్రిత్వశాఖ కు అనుబంధంగా పనిచేసే ఆరోగ్య కుటుంబ సంక్షేమ సబ్ కమిటీ లేనూ, స్కిల్ డెవలప్ మెంట్ సబ్ కమిటీ లోనూ సభ్యురాలిగా కొనసాగుతున్నారు.

## గ్రూప్-2 పరీక్షా కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

- జిల్లాలో 21 కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో ముగిసిన గ్రూప్-2 పరీక్ష
- పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు
- సెక్షన్163 BNSS (144సెక్షన్)అమలు





**మహబూబాద్ జిల్లా, డిసెంబర్ 16(పి సి డబ్ల్యూ న్యూస్):** సోమవారం రోజున గ్రూప్ – 2 రాత పరీక్షలకు సంబంధించి మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ పరిశీలించారు. పరీక్ష సరళిని పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు పరిశీలించారు.మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మరియు పాఠశాల, ఫతిమా హై స్కూల్ తదితర పరీక్ష కేంద్రాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పోలీసు అధికారులు, సిబ్బంది అందరు బాధ్యతగా పని చేయాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష పత్రాలు స్ట్రాంగ్ రూముకు చేరే వరకు అప్రమత్తంగా ఉండాలని ఎస్పి సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో మొత్తం 21 పరీక్ష కేంద్రాలు స్కూలు, కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ తెలిపారు.ం

## కామ్రేడ్ యు రాములు స్థూపాన్ని కూల్చివేతకు జాయింట్ కలెక్టర్ అరుణశ్రీ పూర్తి బాధ్యత వహించాలి

- కమ్యూనిస్టులపై గుడ్డి ద్వేషంతో కామ్రేడ్ రాములన్న స్తూపం కూల్చివేత
- CPI ML మాస్ లైన్ ప్రజా పంథా పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్




**రామగుండం, డిసెంబర్ 16 (పీసీడబ్ల్యూ న్యూస్):** సోమవారం రోజున సీపీఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజా పంథా పెద్దపెల్లి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కార్మికోద్యమ నేత అమరుడు కామ్రేడ్ రాములన్న స్థూపాన్ని కూల్చి వేయడాన్ని నిరసిస్తూ కూల్చి వేసిన స్థలం సందర్శించి నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా పెద్దపెల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్ మాట్లాడుతూ రాములన్న స్తూపాన్ని అభివృద్ధికి అడ్డుగా ఉందనే పేరుతో మున్సిపల్ అధికారులు మున్సిపల్ ఆఫీస్ పక్కనగల కామ్రేడ్. యు. రాములు స్థూపాన్ని జాయింట్ కలెక్టర్ గా ఉన్న అరుణశ్రీ కమ్యూనిస్టులపై ఉన్న గుడ్డి ద్వేషాన్ని ప్రదర్శించి, కమ్యూనిస్టులు దేవాలయాలుగా భావించే స్థూపాన్ని కూల్చివేయడం అత్యంత దురదృష్టకరం కార్మికులు, ప్రజలు అభిమానంతో నిర్మించుకున్న అమరుడు యు రాములు స్థూపాన్ని ఈరోజు తెల్లవారుజామున దొంగ చాటుగా కూల్చివేయడం అప్రజాస్వామికం. శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ మక్కాన్సింగ్ ఇప్పటికైనా జోక్యం చేసుకొని మరో చోట స్తూపం నిర్మించుకోవడానికి స్థలం కేటాయించాలని కోరుతున్నాం. కమ్యూనిస్టుల స్థూపాన్ని కూల్చివేసి అవమానించిన జాయింట్ కలెక్టర్ అరుణశ్రీ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేయబోతున్నాం. ఇలాంటి చర్యలు కార్మికుల మనోభావాలను దెబ్బతీస్తాయి. కనీసం వినతిపత్రం తీసుకోవడానికి కూడా జాయింట్ కలెక్టర్కు సమయం లేదు. కమ్యూనిస్టుల వాదన వినేందుకు కూడా ఇష్టపడని జాయింట్ కలెక్టర్ చర్యల మూలంగానే స్తూపం కూల్చివేతకు గురి అయింది. దీనికి పూర్తి బాధ్యత జాయింట్ కలెక్టర్, వహించాలని డిమాండ్ చేస్తున్నాం. కమ్యూనిస్టుల మనోభావాలను దెబ్బతీసే విధంగా స్థూపాన్ని కూల్చివేసిన జాయింట్ కలెక్టర్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం. CPI ML మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా నాయకులు ఆడెపు శంకర్ గూడూరు వైకుంఠం గొల్లపల్లి చంద్రయ్య మార్త రాములు, పెండ్యాల రమేష్, కలువల రాయమల్లు నాని బాబు, కట్ట తేజేశ్వర్, ఇనుగాల రాజేశ్వర్, పోచమల్లు పాల్గొన్నారు.

# మండల ప్రజలుకు చేరువలో 108 సేవలు




**మొగుళ్లపల్లి, డిసెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో. కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో నూతనంగా మొగుళ్లపల్లి మండలానికి కేటాయించిన 108 అంబులెన్సును భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశానుసారం 108 వాహనాన్ని శ్రీ సాంబమూర్తి దేవాలయంలో ప్రత్యేకంగా పూజ కార్యక్రమం నిర్వహించి ప్రారంభించడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. నాయకులు మాట్లాడుతూ. మొగుళ్లపల్లి మండల ప్రజలు ప్రమాదంలో ఉంటే ఆదుకునేందుకు అత్యవసర సేవలకై 108 అంబులెన్సు నిత్యం మండల కేంద్రంలో అందుబాటులో ఉంటుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు బడుగు బలహీన వర్గాలకు ఆపద వస్తే నేనున్నానని 108 లాగా పనిచేసి మండల ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చినందుకు నేడు ప్రజలందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై పది సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ 108 సేవలు ప్రజలకు అందించడంలో విఫలం అయ్యాయని ప్రమాదంజరిగి 108 అంబులెన్సు సమయానికి చేరుకొక ఎంతోమంది ప్రాణాలు పోగొట్టుకున్నారని గుర్తు చేశారు. ఇప్పుడు పది నిమిషాల్లో మండలంలో ఎవరు ప్రమాదంలో ఉన్నా ఫోన్ చేసిన పది నిమిషాల్లో 108 అంబులెన్సు ప్రమాద స్థలానికి చేరుకొని అత్యవసర సేవలను అందించడం జరుగుతుందని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రజల మన్ననలు పొందుతూ. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉంటారని రెండు రోజుల క్రితం భూపాలపల్లి జిల్లాలోని 108 ప్రారంభించడం జరిగింది. గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆమెని తూచా తప్పకుండా ఒక సంవత్సరంలోనే మొగుళ్ళపల్లి మండల ప్రజలకు ఏ ఆపద వచ్చినా 108కు ఫోన్ చేస్తే పది నిమిషాల్లో వారిని గమ్య స్థలం చేరుకుంటుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరములోనే రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేసి ప్రజా పాలన అందిచడం గర్వాంగా ఉందని మొగుళ్లపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ సి వైద్యురాలు పోరండ్ల నాగరాణి, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ రఫీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆకుతోట కుమారస్వామి, మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము, పట్టణ అధ్యక్షులు క్యాతరాజు రమేష్, జిల్లా నాయకులు తక్కళ్లపెల్లి రాజు,మండ రవీందర్, మోటే ధర్మారావు, నరహరి బక్కిరెడ్డి, బొల్లపెల్లి రాములు, దండె వెంకటేశ్వర రెడ్డి, ఓనపాకాల ప్రసాద్, మెరుగు సురేష్, డాక్టర్ చాట్ల రవీందర్, జనార్ధన్, బండారి కొమురయ్య, బిక్షపతి, పాల్గొన్నారు.

## చొప్పదండిలో విద్యాభివృద్ధికి కృషి

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అసెంబ్లీలో కలిసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం
- గంగాధరలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి వినతి పత్రం సమర్పించిన ఎమ్మెల్యే



**రామడుగు, డిసెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం లో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గంగాధర మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసి వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రారంభించేలా చూడాలని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఇంటర్మీడియట్ తర్వాత డిగ్రీ కళాశాలను చదువుకోవడానికి గంగాధర తో పాటు చుట్టూ ప్రక్కల మండలాల విద్యార్థులు కరీంనగర్, జగిత్యాల పట్టణాలకు వెళ్లవలసి వస్తోందని, పేద మధ్యతరగతి విద్యార్థులు ఖర్చులు భరించలేక చదువును మధ్యలోనే నిలిపివేస్తున్న విషయాన్ని గతంలో తాము గుర్తించినట్లు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు.గంగాధర లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే గంగాధర తో చుట్టూప్రక్కల మండలాల విద్యార్థులకు డిగ్రీ విద్యను అభ్యసించడానికి సులువవుతుందని మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేసినట్టు తెలిపారు.ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నియోజకవర్గంలో విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టిని సారించినట్టు తెలిపారు.ఈ మేరకు మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసి తరగతులు ప్రారంభించాలని సీఎం రేవంత్ రెడ్డి ని కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు.మండల కేంద్రంలో డిగ్రీ కళాశాలఏర్పాటుకు స్పందించిన సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే సత్యం కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు

## కేఆర్ దిలీప్ రాజ్‌ను కలిసిన ముదిరాజు సంఘం నాయకులు

**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 16(పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ సుబేదారి లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఘనవిజయం సాధించిన సందర్భాన్ని పురస్కరించుకొని కేఆర్ దిలీప్ రాజ్ ని, హాసన్పర్తి ముదిరాజు సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కెఆర్ దిలీప్ రాజ్ ను పుష్పగుచ్చం అందజేసి, శాలువా తో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 66వ డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శీలం పృథ్వీరాజ్, ఉపాధ్యక్షుడు పిట్టల జితేందర్, ప్రధాన కార్యదర్శి పెద్దమ్మ శ్రీనివాస్, శీలం బిక్షపతి, పెదమ్మ సుధాకర్, సంగినేని వీరేశం,రాజ్ కుమార్, రాజేందర్, శశికాంత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు



## బ్యాంకు ఖాతా నుంచి 18 లక్షలు కాజేసిన యువకుడు




**జగిత్యాల, డిసెంబర్ 16(పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన నక్కలక్ష్మణ్అనేవ్యక్తిఎస్పారె-స్పీలో అటెండర్ ఉద్యోగం చేస్తూ 2011లో పదవీ విరమణ పొందాడు..పక్క ఇంటిలో ఉంటున్న యువకుడు బ్యాంకులో తన సెల్ నంబరు మార్చుకుని...అతనికి వచ్చే 46 వేల పింఛను నుంచి ప్రతి నెల 26 వేలు కాజేస్తున్నట్లు ఈ మధ్యనే గుర్తించారు..బాధితుడు ప్రజావాణిలో ఫిర్యాదు చేశాడు

## కలెక్టరేట్ ఎదుట మధ్యాహ్న భోజన నిర్వాహకుల నిరసన




**జగిత్యాల,డిసెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట మధ్యాహ్న భోజననిర్వాహకులు సోమవారం నిరసన వ్యక్తం చేశారు.నిత్యవసర వస్తువుల ధరలు పెరిగినందున మధ్యాహ్నభోజనం బిల్లులను పెంచి చెల్లించాలని వారు డిమాండ్చేశారు. నెలల తరబడి బిల్లులుచెల్లించకపోవడందారుణమని మండిపడ్డారు. అప్పులు చేసి భోజనంతయారు చేయాల్సి వస్తుందని వాపోయారు.

## కరీంనగర్ సిటీలో రోజు విడిచి రోజు నీటి సరఫరా...



నగర పాలక సంస్థ కరీంనగర్

తేది: 16.12.2024

-: పత్రిక ప్రకటన :-

ఇందు మూలముగా కరీంనగర్ ప్రజలకు తెలియజేయునది ఏమనగా, నగరంలోని ఫిల్టర్ బెడ్ వద్ద గల 36MLD ఫిల్టరేషన్ ప్లాంట్ నందు మిషన్ భగీరథ డిపార్టుమెంట్ వారు మరమత్తు పనులు చేయడం జరుగుతునందున నీటి సరఫరాకు అంతరాయము కలుగును. కావున తేదీ:18.12.2024 అనగా బుధవారం రోజు నుండి 23.12.2024 సోమవారం వరకు నగరంలోని అన్ని డివిజన్లలో రోజు విడిచి రోజు నీటి సరఫరా చేయడం జరుగుతునది. కావున కరీంనగర్ పట్టణ పరిధిలో గల ప్రజలు త్రాగు నీరును పొదుపుగా వాడుకోగలరని మనవి.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
నగర పాలక సంస్థ, కరీంనగర్

**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 16(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరంలోని ఫిల్టర్ బెడ్ వద్ద గల 36MLD ఫిల్టరేసన్ ప్లాంట్ నందు మిషన్ భగీరథ డిపార్టుమెంట్ వారు మరమత్తు పనులు చేయడం జరుగుతునందున నీటి సరఫరాకు అంతరాయము కలుగుతుందని 52వ డివిజన్ కార్పొరేటర్ మహమ్మద్ అఖిల్ ఫిరోజ్ అన్నారు, కావున ఈ నెల18 అనగా (బుధవారం) రోజు నుండి 23వ తేదీ (సోమవారం) వరకు నగరంలోని అన్ని డివిజన్లలో రోజు విడిచి రోజు నీటి సరఫరా చేయడం జరుగుతునది. కావున కరీంనగర్ పట్టణ పరిధిలో గల ప్రజలు త్రాగు నీరును పొదుపుగా వాడుకోవాలని చెప్పారు.

## సీఎం కప్ టోర్నీకు ముఖ్య అతిథులుగా సుడా చైర్మన్ జిల్లా కలెక్టర్...




**కరీంనగర్, డిసెంబర్ 16(పీసీడబ్ల్యూ న్యూస్):** జిల్లా స్థాయి సీఎం కప్ టోర్నమెంట్ ను కరీంనగర్ లోని స్టేడియం లో నిర్వహిస్తుండగా నేడు జిల్లా కలెక్టర్ పమేల సత్పతితో కలిసి ముఖ్య అతిధిగా హాజరై క్రీడాలను ప్రారంభించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి.. ఈ సందర్భంగా క్రీడా జ్యోతిని వెలిగించి, క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించడం జరిగింది.







## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ ఆనందరావు...

**వేములవాడ, డిసెంబర్ 16 (పీసీడబ్ల్యూ న్యూస్):** కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు మల్లికార్జున్ తల్లి ఉరడి రామవ్వ, ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా సోమవారం బాధిత కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట సెస్ వైస్ చైర్మన్ తిరుపతి, జిల్లా పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య, మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, నాయకులు రాఘవరెడ్డి, బండ నరసయ్య, మామిడాల ప్రభాకర్, మంతెన సంతోష్, గంగాధర్, యూసఫ్, శ్రీనివాస్, చీటి సంధ్య, పల్లం నరసయ్య, శివతేజలు ఉన్నారు.

## ఘనంగా పుట్టినరోజు వేడుకలు...



**కురవి, డిసెంబర్ 16(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలోని నల్లెల్ల గ్రామంలో మాజీ సర్పంచ్ గా విధులు నిర్వహించిన ఎర్రం రెడ్డి సుధాకర్ రెడ్డి తన 75 వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మండల మైనారిటీ నాయకులు జాతీయ వికలాంగుల హక్కుల వేదిక మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సయ్యద్ ఖాజా తన 75 పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు షేక్ ముస్తఫా, బాబుమియా, సయ్యద్ చాంద్, అంబటి మల్లికార్జున్, బట్టి యాలాద్రి, పల్ల సత్తిరెడ్డి, పళ్ళ వెంకటరెడ్డి, తోట యాదయ్య, తోట రాములు, పి శ్రీనివాస్, పాల్గొన్నారు.

## తల్లికి పరీక్ష.. రెండు నెలల పాపాను ఎత్తుకొని అడించిన హోం గార్డ్



**రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 16(పిసిడబ్ల్యూన్యూస్) :** రాష్ట్రవ్యాప్తంగా రెండవ రోజు గ్రూప్ 2 పరీక్షలు కొనసాగుతుండగా,రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పరిధిలోని దామిక డిగ్రీ కళాశాలలో పరీక్ష రాయడానికి ఒక మహిళ అభ్యర్థి తన రెండు నెలల పాపాతో వచ్చారు. తల్లి పరీక్ష రాయడానికి పరీక్ష కెద్రంలోనికి వెళ్లడంతో నానామ్మ దగ్గర ఉన్న పాపా ఎడవడంతో అక్కడే విధులు నిర్వహిస్తున్న హోం గార్డ్ షాహనాజ్ గమనించి పాపా ని ఎత్తుకొని అడించింది.

## నేటి నుంచి ధనుర్మాస మహోత్సవాలు..

**జగిత్యాల టౌన్, డిసెంబర్ 16(పిసిడబ్ల్యూ న్యూస్):** ధనుర్మాసం ఆధ్యాత్మికంగా ప్రసిద్ధమైనది. సూర్యుడు ధనుస్సురాశిలో సంచరించే పుణ్యకాలమిది. ఈ మాసంలో తెల్లవారు జామునే తీర్థప్రాదాలను ఆచరించి దైవారాధన, ప్రదక్షిణ చేయడం ఆచారం. ఈ నెల 16 నుంచి ధనుర్మాసం ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. జగిత్యాల పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాయంలో నేటి నుంచి జనవరి 14 వరకు 30 రోజులపాటు ధనుర్మాస ఉత్సవాలకు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ అర్చకులు తెలిపారు. ఈ నెల రోజులు తిరుప్పావై ప్రవచనాలు చేయనున్నారు. ఉత్సవాలదసందర్భంగాఆలయంలో తిరుప్పావై, శ్రీ లక్ష్మీ విష్ణుసహస్రనామ పారాయణం, నాయినాయిగ 16 వ పాశురం, క్షీరాభిషేకం, ముక్కోటి ఏకాదశి, కూడారై, శ్రీగొదారంగనాథ స్వామి కళ్యాణం తదితర కార్యక్రమాలు నిర్వించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు తరలివచ్చి ఉత్సవాలు విజయవంతం చేయాలని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ అర్చకులు తెలిపారు.



## టీయూడబ్ల్యూజే కరీంనగర్ జిల్లా నూతన కమిటీ బాధ్యులకు అభినందనలు

- మంత్రి పొన్నం ప్రభాకర్...





**కరీంనగర్ జిల్లా, డిసెంబర్ 16 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ కరీంనగర్ జిల్లా నూతన కమిటీ బాధ్యులందరికీ రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. టి యు డబ్ల్యూ జే (ఐజేయు ) నూతన అధ్యక్షునిగా ఎన్నికైన గాండ్ల శ్రీనివాస్ , కార్యదర్శిగా ఎన్నికైన కొయ్యడ చంద్రశేఖర్ , కోశాధికారిగా ఎన్నికైన గాజుల వెంకటేష్ , ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన గాండ్ల సంపత్ లకు , మరో ఇద్దరు ఉపా ధ్యక్షులు శైలేందర్, ఎండీ షుకూర్, సంయుక్త కార్యదర్శి లు డి.సంపత్, పోలు సంపత్, చిర్ర తిరుపతి నూతన కమిటీ కార్యవర్గ సభ్యులందరికీ ప్రభాకర్ ఆదివారం రోజున విడుదల చేసిన పత్రికా ప్రకటన ద్వారా శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.కొత్త కార్యవర్గం జర్నలిస్టుల పక్షాన వారికి అండగా నిలబడాలని ఆకాంక్షించారు.ప్రజా పాలన ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## కురవిలో రెండవ రోజు దీక్ష...

- రైతులందరికి రుణమాఫీ చేయాలి
- ఎఐకెఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జు దేవేందర్
- సీరోల్ మండల టీయూడబ్ల్యూజే ( ఐజేయూ) కోశాధికారి చల్ల వేణు







**కురవి, డిసెంబర్16(పిసిడబ్ల్యూ న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం రైతు పంట రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు ఆంక్షలు లేకుండా రైతులందరికి రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని ఎఐకెఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జు దేవేందర్ ప్రభుత్వాన్ని కోరారు. కురవి మండలం తట్టుపల్లి గ్రామానికి చెందిన దళిత రైతు బేతమళ్ళ సహదేవ్ కురవి మండల కేంద్రంలో శాంతియుతంగా చేపడ్తున్న దీక్ష సోమవారానికి రెండవ రోజుకు చేరింది. ఈ దీక్షకు ఎఐకెఎంఎస్ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. దేవేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆంక్షలు లేకుండా అర్హులైన రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ ఖచ్చితంగా అందేలా చూడాలని కోరారు. ఈ దీక్షకు ఎఐకెఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ తాజ్ పాష, ఎఎస్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చారిహరీష్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూగులోతు రవి నాయక్, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర మాజీ ఉపధ్యక్షులు సైయ్యద్ ఖాజా, బిఎస్పి డోర్నకల్ నియోజకవర్గ నాయకులు ఐతం ఉపేందర్, టీడిపి పార్టీ కురవి మండల అధ్యక్షులు పెరం వీరస్వమి, బిఆర్ఎస్ దళిత ఉద్యమా నాయకుడు కిన్నెర మల్లయ్య, సీపీఐ కురవి గ్రామ కార్యదర్శి తురుక రమేష్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కన్వీనర్ గంధశిరి జ్యోతిబాస్, గిరిజన సంఘం నాయకులు మాలోత్ కిషన్, రైతులు బేతమల్ల నారాయణ, బానోత్ వీరన్న నాయక్, గుంజ రాజు, దారావత్ క్రాంతి, గుంజ వెంకటరత్నం, సీరోల్ మండల టియుడబ్ల్యూజె (ఐజేయూ) కోశాధికారి చల్ల వేణు ,తదితరులు దళిత రైతు, జర్నలిస్ట్ సహాదేవ్ దీక్ష కు సంఘీభావం తెలిపారు.

## గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి


- ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల టౌన్, డిసెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల పట్టణంలోని ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జగిత్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.



## పదవి విరమణ పొందిన కార్మికులారా అధికారులను నిలదీయండి?

- పేరున్న ఉన్నతాధికారి గల్లీలో రాజకీయం?
- త్రిమూర్తులు ఒక్కటైతే గ్రామాన్ని తారుమారుచేయవచ్చు?
- చనిపోయిన శవాల పేరుతో ఉద్యోగ అవకాశాలు?
- దేవాపూర్‌లో మారుతున్న పరిణామాలపై వరుస కథనాలు




**కాసిపేట ప్రతినిధి, డిసెంబర్ 15(పిసిడబ్ల్యూ న్యూస్):** అధికారం తన చేతిలో ఉందని ఇష్ట రాజ్యాంగ రాజ్యమేలుతున్నారు కొందరు?. చనిపోయిన శవాల పేరుతో జేబులు నింపుకుంటున్నారు? మంచిర్యాల జిల్లా, కాసిపేట మండలం,దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కర్మాగారంలో విధులు నిర్వహించి మరణించిన కొన్ని సంవత్సరాల అనంతరం ఇప్పుడెలా ఉద్యోగ అవకాశాలు ఇస్తారని కొందరు కార్మికులు మండిపడుతున్నారు?, కర్మాగారంలో ఎంతోమంది కార్మికులు పదవి విరమణ పొందకమందు ఐదు సంవత్సరాల ముందే తనయుల ఉద్యోగాల కొరకు పదవిలో ఉన్న కొందరు నాయకుల చుట్టూ తిరిగిన వారుఉన్న సమయంలో అనేక మంది కార్మికులు ఉద్యోగ అవకాశాల కొరకు తిరిగి తిరిగి వేసారి పోయారు. ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని మాయమాటలు చెప్పిన మాజీ కార్మిక నాయకులు కాలాన్ని కాలయాపన చేస్తూ కార్మికులకు ఎందరికో ఆశ చూపించి చివరికి చేతులెత్తేశారు. ఆ రోజుల్లోనే యాజమాన్యానికి తొత్తులుగా మారిన కొందరు కార్మికులకు మాత్రం ఉద్యోగ అవకాశాలు కల్పించుకున్నారు. ఇదేమిటని ప్రశ్నించిన కార్మికులపై అప్పటి యాజమాన్యం వారిపై చర్యలు తీసుకున్నారు? పదవి విరమణ పొందిన కార్మికులు కొందరు వారి ఉద్యోగాలు అమ్ముకునే అవకాశాన్ని కల్పించాలని యాజమాన్యాన్ని నిలదీసేందుకు తయారవుతున్నారని విశ్వసనీయ సమాచారం. ప్రభుత్వాలు మారితే కర్మాగారం కార్మిక చట్టాలు మారుతాయా అని కొందరు మాజీ కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు?. పదవి విరమణ పొందిన కార్మికులు కొందరు కూడా వారి తనయులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతున్నారు. కార్మిక చట్టాలు తెలిసిన కార్మిక నాయకులు లేకపోవడంతోనే కర్మాగారంలో ఇష్టారాజ్యంగా రాజ్యమేలుతున్నారని స్థానికులే కాకుండా చట్టాలు తెలిసిన ఎందరో నాయకులు దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కర్మాగారంలో మారుతున్న పరిణామాలపై మండిపడుతున్నారు?. కర్మాగారంలో విధులు నిర్వహించిన పర్మినెంట్ కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు ఎంతోమందికి అన్యాయం జరిగిందని న్యాయపోరాటం చేస్తామని అంటున్నారు. మరికొందరికి కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.పదవి విరమణ పొందిన కార్మికులారా మీ తనయుల ఉద్యోగాల కోసం పోరాడండి. మరో సమాచారంతో మరో రోజు కలుద్దాం.

## తిమ్మాపూర్ మండలంలోని సర్పంచ్లు ముందస్తు అరెస్టు...




**కరీంనగర్ జిల్లా, డిసెంబర్ 16 (పీసీడబ్ల్యూ న్యూస్):** సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు ఇవ్వాలి. పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి చేసిన శ్రమ విలువకట్టలేనిది .గ్రామాల అభివృద్ధికి భార్య,పిల్లల పిన వున్న బంగారం ,బూములు తాకట్టు పెట్టి గ్రామాల అభివృద్ధికి పాటుపడ్డ సర్పంచులు ఆత్మహత్యలె శరణ్యమా. అప్పుల వాళ్ళకి వడ్డీ కట్టలేక సమాధానం చెప్పలేక ఎన్నో ఈబంధులకు గురవుతూ మొహం చాటు వేసుకుంటున్నం.ప్రభుత్వాలు ఏవైనా గ్రామాల అభివృద్ధికేగా సర్పంచులు పనిచేసింది. ఈనాటి గ్రామాలే రేపటి దేశ భవిష్యత్తుకు పట్టుకొమ్మలన్న బహోనుభవుల మాటలు మరించినరా. ఈ కార్యక్రమం లో sc, st తాజా మాజీ సర్పంచులు అధ్యక్షుడు మేడి అంజయ్య మాట్లాడుతూ మాకు పెండ్డింగ్ బిల్లులు సరియన సమయం లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎవ్వనట్టువితే ఆమరణ నిరహార ధిష్య కు మళ్ళీ పుంజుకుంటాము.అయ్య పాలకులరా మా బాధ అర్థం చేసుకోవాలని వెంటనే పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని వేడుకుంటున్నాను. కావున సరియాన సమయానికి ఎవ్వనట్టు ఐతే సర్పంచ్ ల కుటుంబాలు ఆత్మ హత్యలకే శరణ్యం.ఈ కార్య్రమంలో తిమ్మాపూర్ (LMD) పోలీస్ స్టేషన్ లో అరెస్టు అయినవారు. మీసాల అంజయ్య,రెడ్డి త్రివేణి తిరుపతి రెడ్డి,మల్లెత్తుల అంజయ్య, వాడ్లూరి శంకర్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకోవాలి

- టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు కోడం అజయ్
- మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు

**సుల్తానాబాద్:డిసెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకొని పట్టుదలతో ముందుకు సాగాలని మున్సిపల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు, టేబుల్ టెన్నిస్ అధ్యక్షులు కోడం అజయ్ అన్నారు. స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల లో సోమవారం పెద్దపల్లి జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలను ప్రారంభించారు. జిల్లా లోని వివిధ పాఠశాల నుంచి 100 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని,లక్ష్యం దిశగా ముందుకు సాగాలని, గెలుపోటములు సమానంగా తీసుకోవాలని, రాష్ట్రస్థాయిలో విజయం సాధించి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి పోటీల్లో గెలుపొంది రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు మెడల్స్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, టేబుల్ టెన్నిస్ జిల్లా కార్యదర్శి బొల్లి సత్యనారాయణ, అసోసియేషన్ కోశాధికారి గోపికృష్ణ, సహాయ కార్యదర్శి ఇక్బాల్, తిరుపతి,పీఈటీలు ఆసియా, మధు తదితరులు పాల్గొన్నారు.



# ఏజెన్సీలో గిరిజనేతరుల ఇండ్ల నిర్మాణాలపై (ఎల్టిఆర్) కేసుల పేర్లతో బ్లాక్ మెయిల్..

- గిరిజనులు ,గిరిజనేతరుల మధ్య చిచ్చు పెట్టే వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలి
- బ్లాక్ మెయిల్ చేస్తున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలి
- లంబాడ కుల సంఘ నేతలు



**బయ్యారం,డిసెంబర్ 16(పిసిడబ్ల్యూ న్యూస్):** బయ్యారం మండలం కేంద్రంలోని లంబాడి కుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆ కుల సంఘం ముఖ్య నాయకులు మాట్లాడుతూ మండలంలో పలు సమస్యలు, గిరిజనేతరుల ఇండ్లపై ఎల్టిఆర్ కేసులు వెయ్యడంపై ఏజెన్సీ చట్టాలను సాకుగా చూపి గిరిజనేతరులను బెదిరింపులకు గురిచేయడం బాధకరమని అన్నారు.ఎవరి స్థలాల్లో వాళ్ళు ఇల్లు కట్టుకుంటుంటే కొంత మంది గిరిజన సంఘాల పేర్లతో కేసులు పెడుతూ బ్లాక్ మెయిల్ చేయడంపై ద్వాజమేత్తారు..గత నెల రోజుల నుండి గిరిజనేతరులకు నోటీసులు పంపించి వారి పేర్లను సోషల్ మీడియాలో పెట్టడం ఏమిటని వారు ప్రశ్నించారు.గిరిజనేతరులకు ఈ ప్రాంతంలో జీవించే హక్కు లేదనడం రాజ్యాంగ విరుద్దమని, స్వాంతంత్ర్యం రాకముందు గిరిజనులు ,గిరిజనేతరులు అన్నదమ్ముల వలే ఉన్నారని అన్నారు.ఎల్టీ ఆర్ కేసులు ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల భూమి గిరిజనేతరుడు ఆక్రమిస్తే ఎల్టీ ఆర్ వర్తిస్థుందని. గిరిజనేతరుల నిర్మాణాలపై గిరిజన మూడో వ్యక్తి ఎల్టీ ఆర్ కేసుల వెయ్యడం పైన అధికారులు స్పందించవలసిన అవసరం లేదని న్యాయస్థానమే చెబుతుంది. అక్రమ నిర్మాణంలు జరిగితే చట్టం, అధికారులు చూసుకుంటారని తెలిపారు. మండలంలో గిరిజనుల ముసుగులో,ఎల్టీ ఆర్ కేసులంటే ఎవరు భయపడాల్సిన అవసరం లేదని అన్నారు.ఎవరు బ్లాక్ మెయిల్ చేసిన దైర్యంగా ఉండాలని కోరారు. గిరిజనులు ,గిరిజనేతరుల మధ్య చిచ్చు పెట్టే వారిపై అధికారులు చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ధారావత్ నాగు నాయక్, బానోతు రాము నాయక్, భూక్య రాములు నాయక్, భూక్యా రవినాయక్ ,భూక్య నరేష్, బానోతు రాజేష్, గుగులోతు నర్సింగ్, చంటి, సరిరాం, సంజీవ, చంద్రు, కిరణ్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# గొల్ల కురుమల హక్కుల సాధనకై డిసెంబర్ 19న చలో హైదరాబాద్

- రాష్ట్రంలో కనీసం పశు సంవర్ధక శాఖకు మంత్రిని, డైరెక్టర్‌ను కేటాయించని పరిస్థితి
- నామమాత్రంగా ప్రభుత్వ పశువైద్య కేంద్రాలలో మందులు
- (జి.ఎం.పి.ఎస్) జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్



**గార్ల, డిసెంబర్ 16(పిసిడబ్ల్యు న్యూస్):** గొల్ల కురుమల హక్కుల సాధనకై ఈనెల19న, చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ గొల్లకురుమలకు పిలుపునిచ్చారు.సోమవారం గార్ల మండలం గోపాలపురం గ్రామంలో సొసైటీ అధ్యక్షులు వడ్డేపూడి మల్లయ్య అధ్యక్షతన గ్రామ సొసైటీ సమావేశం జరిగింది. గొల్లకురుమలకు రెండు లక్షల రూపాయల నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 19న ఇందిరా పార్క్ ముందు నిర్వహించే ధర్నాకు సంబంధించిన కరపత్రాలను గోపాలపురం గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ ముందు జరిగే ధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథి గా పాల్గొన్న జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో కనీసం పశుసంవర్ధక శాఖకు డైరెక్టర్ ను,మంత్రినీ కేటాయించని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిందని, ప్రభుత్వం సంబరాలు చేసుకుంటుంది. కానీ గొల్ల కురుమ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే లానే ఉన్నాయని అన్నారు. గొల్ల కురుమల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేల దృష్టికి,ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువేళ్లిన ప్రయోజనం లేదని, నామమాత్రంగా ప్రభుత్వ పశువైద్య కేంద్రాలలో మందులు ఉన్నాయని, పూర్తిస్థాయిలో మూగ జీవాలకు సరిపడ మందులు లేవని తెలిపారు.ప్రతి గ్రామంలో వెటర్నరీ హాస్పటల్ ఏర్పాటు చేయాలని,ఖాళీగా ఉన్న వెటర్నరీ వైద్య పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా అన్ని గొర్రెలు,మేకలకు ప్రభుత్వమే ఉచితంగా ఇన్సూరెన్స్ కల్పించాలని, 50 సంవత్సరాలు దాటిన గొల్ల కురుమలకు 5000 పెన్షన్ ఇవ్వాలని,ప్రమాద వశాత్తు చనిపోయిన గొర్ల కాపరులకు 10 లక్షల ఎక్స్ గ్రేషియో ఇవ్వాలని,కొత్త జిల్లాల ప్రాతిపదికన జిల్లా యూనియన్లు విభజించి, సొసైటీలకు ఏకకాలంలో ఎన్నికల నిర్వహించాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే గొల్ల కురుమలకు రెండు లక్షల రూపాయలు నగదు బదిలీ చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చి మరిచిందని అన్నారు. ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 19న, ఇందిరా పార్క్ ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి గొల్ల కురుమలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమస్యలు పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు చేస్తామని ప్రభుత్వం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఇమ్మడి గోవిందు, జడ శీను, చీర్ల వెంకన్న, గ్రామ పెద్ద గొల్ల ఎర్రబోయిన ఉపేందర్ రావు, గోసు వెంకట నర్సు, జవ్వ శీను, పొదిలి చిన్న నాగయ్య, పొదిలి మల్లయ్య, నాగరాజు, వెంకటేష్ పాల్గొన్నారు.

# వెలిచాల జగపతిరావుపై గ్రూప్-2లో ప్రశ్నలు..



**కరీంనగర్, డిసెంబర్ 16 (పీసీడబ్ల్యూ న్యూస్):** జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యే, మలిదశ తెలంగాణ ఉద్యమ నేత వెలిచాల జగపతి రావు పేరు మీద గ్రూప్ (2)లో రెండు ప్రశ్నలు వచ్చాయి. నాలుగో పేపర్ లో 52వ ప్రశ్నగా 'ఎవరి ఆధ్వర్యంలో 'తెలంగాణ శాసన సభ్యుల ఫోరం' ఏర్పడింది అని ప్రశ్న అడిగారు. తెలంగాణ ఏర్పాటు చేయాలనే డిమాండ్ తో 1992లో వెలిచాల జగపతిరావు కన్వీనర్ గా, జానారెడ్డి చైర్మన్ గా తెలంగాణ శాసన సభ్యుల ఫోరాన్ని ఏర్పాటు చేసి అన్ని పార్టీలకు చెందిన 92 మంది ఎమ్మెల్యేల సంతకాలతో అప్పటి ప్రధాని పీవీ నర్సింహారావుకు వినపతిపత్రం సమర్పించారు. అలాగే 55వ ప్రశ్నగా 'వెలిచాల జగపతి రావుకు సంబంధించి కింది వ్యాఖ్యలను పరిగణించండి.' అనే ప్రశ్న ఇచ్చారు. 1989 లో ఆయన కరీంనగర్ లో తెలంగాణపై మూడు రోజుల సదస్సు నిర్వహించడం, దుశర్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన జల సాధన సమితి ఉద్యమంలో చురుగ్గా పాల్గొనడం ఆయనకు సంబంధించి వ్యాఖ్యల్లో సరైనవని ఆయన కుమారుడు, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇన్ చార్జీ వెలిచాల రాజేందర్ రావు వెల్లడించారు. 1989లో తెలంగాణ ఆవశ్యకతపై మూడు రోజుల సదస్సు నిర్వహించి మలిదశ ఉద్యమానికి తన తండ్రి అంకురార్పణ చేశారని గుర్తు చేశారు. గ్రూప్ (2)లో ప్రశ్నలు ఇవ్వడం ద్వారా తన తండ్రి త్యాగాన్ని, ఆయన పోరాట చరిత్రను ఈ తరానికి తెలియజేసినందుకు టీజీపీఎస్సీ బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉమ్మడి కరీంనగర్ జిల్లా టిజిపిప జిల్లా నాయకుల ప్రక్షాళన...

- ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ, జనరల్ గురుకులాల తల్లిదండ్రుల ఐక్యత వర్ధిల్లాలి.

**కరీంనగర్ జిల్లా, డిసెంబర్ 17(పీసీడబ్ల్యూ న్యూస్):** సోమవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో దార మధు రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ అధ్యక్షతన ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పెద్దపల్లి, కరీంనగర్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటిల పునర్విభజన చేసి పని తీరు హాజరు పట్టికని క్రమ బద్ధీకరణ చేస్తూ పునర్నిర్మాణం చేయడం జరిగినది, కమిటి పరిశీలకులుగా గుడిసె పవన్ కుమార్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హాజరైనారు. అంబాల ప్రభాకర్ రాష్ట్ర అధ్యక్షులు ఆదేశాల మేరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని నాలుగు కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటిలను దార మధు రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉమ్మడి కరీంనగర్ జిల్లాల ఇంచార్జ్ రద్దు చేయడం జరిగినది. తిరిగి నిర్మాణం కోసం జిల్లాల వారిగా కరీంనగర్ తడగొండ శంకర్, పెద్దపల్లి సిలుముల సంజీవ్, జగిత్యాల గంజాయిలా గంగాధర్, రాజన్న సిరిసిల్ల వేముల లక్ష్మీరాజం లను జిల్లా కమిటి ల నిర్మాణం ఇంచార్జీలుగా నియమించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ పాల్గొన్నారు.




# జర్నలిస్టు సిరిసిల్ల అనిల్ కుమార్‌ను సన్మానించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 16(పీసీడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్ ఇటీవల జరిగిన TUWJ-IJU కరీంనగర్ జిల్లా జర్నలిస్టు యూనియన్ నూతన కార్యవర్గాన్ని కేంద్ర హెూంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ సన్మానించారు. ఈ సందర్భంగా ఈసీ మెంబర్‌గా పోటీ చేసి ఘనవిజయం సాధించిన తిమ్మాపూర్ మండలానికి చెందిన సిరిసిల్ల అనిల్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపి బండి సంజయ్ కుమార్ సత్కరించారు. నూతన కార్యవర్గం నిబద్ధతతో ఉండి జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా యూనియన్ నాయకులు ముందుండాలన్నారు. తను కూడా జర్నలిస్టుల సమస్యలపై తనవంతుగా కృషి చేస్తానన్నారు.

# మంత్రి సీతక్క అసెంబ్లీలో చేసిన ప్రకటనను ఖండించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట, డిసెంబర్ 16 (పీసీడబ్ల్యూ న్యూస్):** మంత్రి సీతక్క అసెంబ్లీలో చేసిన ప్రకటనల గురుంచి ఈ సందర్భంగా మాట్లాడుతూ, అసెంబ్లీలో నిండు సభలో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ ( సీతక్క) పక్క నియోజక వర్గం ములుగు నుండీ ప్రాతినిథ్యం వహిస్తున్నారు. అన్నీ అబద్ధాలు,అసత్యాలు మాట్లాడినారు.కొత్తగా రోడ్ల నిర్మాణము చేయడానికి సంబందించిన అన్నీ నిధులను విడుదల చేశామని, ప్రతీ గ్రామ పంచాయితీ తో పాటు ,స్వచ్ఛభారత్ గ్రామాలు తండాలలో కొత్తగా రోడ్ల నిర్మాణం చేస్తున్నాం అని చెప్పి తప్పుడు ప్రకటన చేశారు.పక్క నియోజక వర్గం కుతా వేటు దూరంలో ఉన్న నర్సంపేట నియోజకవర్గంలో నేను శాసన సభ్యుడిగా గత ప్రభుత్వంలో మంజూరు చేసిఅంటువంటి నిధులు వందల కోట్ల రూపాయలు రద్దు చేసినారు రద్దు చేయడం,దాటా వేయడం ,కక్ష పూరితంగా వ్యవహరించడం మీకు కనపడడం లేదా ఇలాంటి తప్పుడు ప్రకటనలు చేయడం శోచనీయం.ఒక్కనాడు అయిన నర్సంపేట కి వచ్చి సమీక్ష సమావేశం నిర్వహించార.సమీక్ష చేయండి మీకే తెలుస్తుంది ఎందుకంటే పక్కనే ఉన్నారు కదా నర్సంపేట నియోజకవర్గంలో తండాలకు , గ్రామాలకు,పల్లెలకు, ఇచ్చిన బిటి,సిసి,రోడ్లు పాటు,మహిళ భవనాలతో పాటూ అనేక రకాల అభివృద్ధి నిధులు ,గతంలోనే మంజూరు అయి ఉన్నావి.అనేక రాష్ట్ర స్థాయి ఇనిస్ట్యూషన్స్, విద్యాసంస్థలు, రిసెర్చ్ సెంటర్ లు, ఎక్కడికి అక్కడ మూలుగుతున్నవి ఈ ప్రభుత్వానికి పట్టింపు లేదు, అసెంబ్లీలో మాట్లాడానికి నీ పక్క నియోజకవర్గంలో జరిగే అటువంటి పరిస్థితులకు ఏ మాత్రం సంబంధం లేదు ప్రభుత్వం పై పట్టు లేదు నియోజకవర్గంలో సమీక్షించే ఓపిక లేదు నర్సంపేట నియోజక వర్గానికి ఒక్కసారి అయినా వచ్చి సమీక్ష సమావేశం నిర్వహించే పరిస్థితి లేదు,సొంత జిల్లా పూర్వపు వరంగల్ జిల్లా నుంచి ప్రాతినిథ్యం వహించే సీతక్క నర్సంపేట అభివృద్ధి పై ఒక్కనాడు కుడా మీరు ఎందుకూ సమీక్ష నిర్వహించలేదు,మీ ఎమ్మెల్యే లు,మీ అధికార పార్టీ కాంట్రాక్టర్ లకు వాటాలు ఉన్నటువంటి ఏజెన్సీలు పనిచేస్తే నేమో 2 నెలలకే బిల్లులు వస్తాయి.గత ప్రభుత్వంలో పనులు చేసునటుంటి 1 సంవత్సరం పైబడిన వాళ్లకి సంవత్సరం నర దాటిన వాళ్లకి మాత్రం బిల్లులు రావు కావాలని బిల్లులు ఆపి బ్లాక్ మెయిల్ చేస్తున్నారు.బిల్లులకోసం 10 శాతం వసూలు చేస్తున్నటువంటి మీ ప్రభుత్వ వైఖరి పట్ల అసెంబ్లీలో మీరు ఎందుకూ మాట్లాడలేదు రాష్ట్రంలో 10 శాతం వసూలు లేకుండా కాంట్రాక్టర్లుకు బిల్లులు లేవు ,మీ ప్రభుత్వానికి కప్పం కడితే రెండు నెలల్లోనే బిల్లులు ఎలా వచ్చినాయి. మీ కొత్త ప్రభుత్వం మార్పు వల్ల అభివృద్ధి ఆగిపోయింది ,కొత్త నిధులు అడిగే వారు ఎవరు లేరు కానీ ఉన్న నిధులు రద్దు అయినాయి.ఉన్న వ్యవస్థ మొత్తం ఆగిపోయింది ఇకనైనా నర్సంపేట వైపు దృష్టి పెట్టండి నర్సంపేట అభివృద్ధి కుంటుపడింది అని మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.

# క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే స్పష్టంగా, వేగంగా పూర్తి చేయాలి

**• కొనుగోళ్లు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలి • అంగన్వాడి కేంద్రాలలో మెనో ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలి • మంచి వాతావరణంలో విద్య బోధనలను అందించాలి • ధాన్యానికి సంబంధించి రైతుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి వెంటనే డబ్బులు పడేందుకు చర్యలు తీసుకోవాలి • జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

**కురవి, డిసెంబర్ 16(పిసిడబ్ల్యూ న్యూస్):** సోమవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ కురవి, మహబూబాబాద్, మరిపెడ మండలాల్లో సుడిగాలి పర్యటన చేశారు.కురవి,మహబూబాబాద్ పట్టణం 11వ వార్డు, భవాని నగర్ కాలనీ, 16వ వార్డు, రామన్నపేట కాలనీ, మరిపెడ మండలం, అబ్బాయిపాలెం గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించారు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి పక్క ఇండ్లు నిర్మించాలనే



ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే సర్వే నిర్వహించడం జరుగుతుందని, ప్రతిరోజు సర్వే నివేదికలు ప్రభుత్వానికి ఆన్లైన్ విధానం ద్వారా సమర్పించడం జరుగుతుందని అన్నారు, ప్రభుత్వం సూచించిన ప్రకారం ఖచ్చితమైన సమాచారం క్షేత్రస్థాయిలో సేకరించాలని, సిబ్బందిని ఆదేశించారు,సర్వే వివరాలను నిత్యం ఉదయం, సాయంత్రం పర్యవేక్షిస్తూ తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయిలో ఇందిర ఇండ్ల సర్వే జరుగుతుందని అన్నారు,కురవి మండల కేంద్రం,మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు,కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని సంబంధిత నిర్వాహకులను ఆదేశించారు, ధాన్యానికి సంబంధించి రైతుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి వెంటనే డబ్బులు పడేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు, ఇప్పటివరకు ఎంత ధాన్యం వచ్చింది, ఎంత ధాన్యం కొనుగోలు చేశారు, ఇంకా ఎంత ధాన్యం రావాల్సి ఉంది అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు,మరిపెడ మండలం, అబ్బాయిపాలెం గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల, అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు, పాఠశాలలో రుచికరమైన భోజనం అందించాలని, మంచి వాతావరణంలో విద్యబోదనలు అందించాలన్నారు, అంగన్వాడి కేంద్రాలలో మెనో ప్రకారం పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని, శ్యామ్, మ్యామ్ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి నిత్యం పర్యవేక్షించాలని, గ్రామాల్లో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాలు హెల్త్, పౌష్టిక ఆహారం అందించెందుకు ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలని సూచించారు,మహబూబాబాద్ పట్టణంలో ఉన్న వెజ్, నాన్ వెజ్, ఫ్రూట్, ఫ్లవర్ మార్కెట్ ను సందర్శించారు, ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు మున్సిపల్ కమిషనర్ రవీందర్, డిప్యూటీ ఇంజనీర్ ఉపేందర్, కురవీ ఎంపీడీవో, తదితరులు ఉన్నారు.

# ఘనంగా ప్రారంభమైన ధనుర్మాస వ్రత పవిత్ర అధ్యాయనోత్సవాలు



**కరీంనగర్ జిల్లా ప్రతినిథి, డిసెంబర్ 16(పీసీడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్ మాసాలలో మార్గ శీర్షం విశిష్టమైనది ఈ మాసం శ్రీ మహా విష్ణువు కు అత్యంత ప్రీతి పాత్రమైన మాసం ఈ మాసంలో



వైష్ణవ క్షేత్రాలు (ఆలయాలు)(వ్యైష్ణవులు) అత్యంత పవిత్రంగా భక్తి ప్రపత్తులతో జరిపే ధనుర్మాస వ్రత పవిత్ర అధ్యయనోత్సవాలు నిన్నటి నుండి అనగా 16 డిసెంబర్ నుంచి 14 జనవరి వరకు అత్యంత వైభవముగా జరుగుతాయని తిమ్మాపూర్ మండలం. మహాత్మా నగర్ లోని శ్రీ తాపాల లక్ష్మీ నృసింహ స్వామి వారి దేవస్థానం ప్రధాన అర్చకులు శ్రీ తిరునగరి వెంకటాద్రి స్వామి తెలిపారు. సోమవారం తెల్లవారు ఝామున నుండి మార్గలి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమైనవని అన్నారు. విష్ణు చిత్తుల వారికి తులసి వనంలో లభించిన పాపకు గోదా అని పేరు పెట్టి అల్లారు ముద్దుగా పెంచారు వ శ్ను చిత్తులవారు శ్రీ రంగ నాథునికి ప్రతి రోజూ తులసి మాలలు అల్లి వేసేవర్యా అల్లిన మాలను తాను ధరించేది గొదా దేవి అవి శ్రీ రంగనాథుని కి అవి అత్యంత ఇష్టముగా ఉండేది ఆండాళ్ (గోదాదేవి) తాను శ్రీ రంగనాథుని వివాహం చేసుకోవడానికి శ్రీ మహా విష్ణువు యొక్క ఆవాతారాలను ఆశువుగా చెప్పిన 30 పాశురాలను నెల రోజుల పాటు రకాలుగా కీర్తించి ప్రార్థించడం ధనుర్మాస వ్రతం యొక్క ప్రత్యేకత ఈ నెల రోజులు అత్యంత వైభవముగా భక్తి ప్రపత్తులతో వైష్ణవ క్షేత్రాలు (ఆలయాలు) తెల్లవారు ఝామున స్వామివారికి అమ్మవారు (గోదాదేవి/ఆండాళ్) ఆలపించిన పాశురాలను చదువుతూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు, ఈ 30 రోజుల ముఖ్యముగా వివాహం కానీ ఆడ పిల్లలకు ఇది ఒక వ్రతంలాంటిదాని అన్నారు, జనవరి 8 న విశేష దీపాల అలంకరణ,జనవరి 10 న ముక్కోటి ఏకాదశి సందర్భముగా ఉత్తర ద్వారా దర్శనం, జనవరి 11 న కుడారై ఉత్సవం (ప్రత్యేక పాయసం తయారు )జనవరి 13 న గోధా రంగనాథుల తిరు కళ్యాణం నిర్వహించబడును అని అన్నారు, ఈ నెల రోజులు వేకువ జామున మహిళలు విశేష మంగళహారతులతో పురుషులు సాంప్రదాయ బద్ధంగా పాల్గొంటారని ధనుర్మాస వ్రతాన్ని భక్తి ప్రపత్తులతో జరుపుకుంటారని తెలిపారు.

# ధర్మపురి అరవింద్‌ని ఢిల్లీలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్



**జగిత్యాల, టౌన్ డిసెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల కేంద్రంలోనినవోదయ కేంద్రీయ విద్యాలయం మంజూరు చేయడం పట్ల ఎంపీ ధర్మపురి అరవింద్ ను హర్షం వ్యక్తం చేస్తూ కలిశారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం నుండి నేషనల్ హైవే విస్తరణలో భాగంగా అంతర్గాం వద్ద హై లెవెల్ బ్రిడ్జి అండర్ పాస్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది.రాయికల్ మండలం బోర్నపల్లి జగన్నాథ్ పూర్ గ్రామాల మధ్యల బ్రిడ్జి ఏర్పాటు చేయాలని జగిత్యాల నుండి చలిగల్ సింగరావుపేట్ ఇటిక్యాల వెళ్ళే జాతీయ రహదారి లో లో లెవెల్ వంతెనలు ఉండడం వల్ల వర్షాలు కురిసిన సందర్భంలో ప్రజల రాకపోకలకు,రవాణా కు ఇబ్బందిగా మారిందని, నిజామాబాద్ జగదల్పూర్ జాతీయ రహదారి నేషనల్ హైవే అనంతారం గ్రామం వద్ద నూతన బ్రిడ్జి ఏర్పాటు చేయాలని, జగిత్యాల నుండి పోలాస రహదారిలో తిప్పన్నపేట పోలాస గ్రామాల మధ్యలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని దానిని బ్లాక్ స్పాట్ రోడ్డుగా గుర్తించి నిధులు మంజూరు చేసి డివైడర్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. జగిత్యాల నియోజకవర్గ బీర్పూర్ మండలంలో గిరిజన ఆదివాసి బంజారాలు చాలా మంది ఉన్నారు కోమన్ పల్లి గ్రామంలో ఏకలవ్య పాఠశాల ఏర్పాటుకు చొరవ తీసుకోవాలని వినతి పత్రాన్ని ఇచ్చి కోరడం జరిగింది.సానుకూలంగా స్పందించిన ఎంపీ నిధుల మంజూరుకు హామీ ఇచ్చారని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ తెలిపారు.

# పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య

**టేకుమట్ల, డిసెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండలంలోని ఆసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఉడుత కుమారస్వామి తన బిడ్డ స్రవంతిని గోరికొత్తపల్లి గ్రామానికి చెందిన ఒక అబ్బాయికి ఇచ్చి పెళ్లి చేశాడు నాలుగు సంవత్సరాలు గడిచిన కాలంలో ఎలాంటి అవాంతరాలు లేకుండా ఉన్న క్రమంలో నా బిడ్డకు ఇద్దరు జన్మించగా తదుపరి టేకుమట్ల మండలంలోని అసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మచ్చ రాకేష్ అనే వ్యక్తి పరిచయం ఏర్పడింది పరిచయం ఏర్పడిన కొద్ది రోజులకే నా బిడ్డ ను బ్లాక్ మెయిల్ చేసి నా బిడ్డకు పుట్టిన బాబును కూడా బ్లాక్ మెయిల్ చేసి తీసుకెళ్లాడు తదనంతరం అవమానాన్ని భరించలేక నా బిడ్డ స్రవంతి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది ఆత్మహత్యకు పాల్పడిన బిడ్డను చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడి డాక్టర్లు పరిస్థితి విషమం కావడంతో ఎంజీఎం ఆసుపత్రి వరంగల్ కి పంపించారు అక్కడికి తీసుకెళ్లిన తర్వాత అక్కడ డాక్టర్లు చికిత్స చేస్తూ ఉండడంతో నా బిడ్డ మరణించింది ఈ విషయం మీద టేకుమట్ల ఎస్సై గోగికారి ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు



# జమిలిని స్వాగతిస్తున్నాం: బిఎస్పీ చీఫ్ మాయావతి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,డిసెంబర్ 16,(పిసిడబ్ల్యూ న్యూస్):**వన్ నేషన్ వన్ ఎలక్షన్ ప్రతిపాదనకు బిఎస్పీ చీఫ్ మాయావతి మద్దతు తెలిపారు, కేంద్రం తీసుకొచ్చిన జమిలి ఎన్నికల విధానం సరైందెనని చెప్పారు జమిలి వల్ల ఎలక్షన్ ఖర్చులు తగ్గడంతో పాటు ప్రజా అభివృద్ధి పనులకు ఆటంకం లేకుండా నిరంతరాయంగా కొనసాగేలా చేస్తుందని వెల్లడించారు, ఆదివారం ఆమె లక్నోలో మీడియా తో మాట్లాడారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్కు ఇతర పార్టీలు కూడ మద్దత్తు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఏలాంటి అవకతవకలు జరుగకుండా ఉండాలంటే ఎస్సి, ఎస్టీ, ఓబిసి రిజర్వేషన్లను రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చాలని ఆమె డిమాండ్ చేశారు.

# ముగ్గురు పేద యువతుల పెళ్ళిళ్లకి చేయూత

**- భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి**



**జగిత్యాల,డిసెంబర్ 16 డిసెంబర్ (పిసిడబ్ల్యూన్యూస్):** జగిత్యాల జిల్లాకొండాపూర్ గ్రామానికి చెందిన గాజూరి విజయలక్ష్మి కీ.శే. శ్రీనివాసాచారి కూతురు అశ్వినిరాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన "అట్మాపురం రాజన్న రాజవ్వకూతురు ప్రవళికస్థానిక జగిత్యాల కు చెందిన పేరాల గంగాధర్ రాధకూతురు నిఖితఅనే ముగ్గురు యువతుల వివాహం నిశ్చయం అయ్యింది. వారి కుటుంబాలు ఆర్థికంగా మరియు ఆరోగ్యం పరంగా చాలా ఇబ్బందుల్లో ఉండి ఎటువంటి ఆధారం లేక పోవడం వలన వారి బంధువులు మన సత్యసాయి సంస్థ దృష్టికి తీసుకురావడం జరిగింది, అలాగే వీలైన సహాయం అర్థించడం జరిగింది. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య అనుగ్రహఆశీస్సులతోసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలోసంస్థ ద్వారా తక్షణమే స్పందించి భక్తులు శ్రీ గోగుల శశిధర్ దీప్తి వూటూరి భాస్కర్ గంగ వడ్ల మురళి సుమగుండ రాజశేఖర్ అర్చన,చిటుమల్లలక్ష్మీనారాయణ జయశ్రీ చౌడారపు శ్రీనివాస్ శైలజబట్టు రాజేందర్ – శ్రీలత ఆర్థిక సహకారంతో అమ్మాయిల వివాహం నకు కావలసిన ముఖ్య వస్తువులైన దాదాపు ఒక్కొక్కరికి 14,000 రూపాయల విలువ గల బంగారు మంగళ సూత్రం వెండి మెట్టెలు, పెళ్లి చీర , మంగళ హారతిసెట్,కన్యాదానతాంబూలం చెంబు, స్టీల్ బిందె , ప్లేట్లు , గ్లాసులు తదితర వస్తు సామాగ్రిని, అలాగే 25KGs బియ్యం ను ఈ రోజు అందచేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సత్యసాయి సంస్థ తరపున కన్వీనర్ బట్టు రాజేందర్, ఎర్ర సత్తయ్య , గుండ రాజశేఖర్, వూటూరి భాస్కర్ , గోలి రాజేశ్వర్ రెడ్డి, అమనగంటి నాగభూషణం, మామిడాల చంద్రయ్య , గందె శ్రీకంత్ , గట్టు రాజేందర్, గూడూరు మురళీధర్ రావు, జైశెట్టి రాజ్ కిషన్, ఠాకూర్ నారాయణ్ సింగ్, ఎర్రోజుల రాజశేఖర్ మహిళా సభ్యులు జయశ్రీ , శ్రీలత , అర్చన తదితరులుపాల్గొన్నారు.గ్రామస్థులు రత్నాకర్ రావు, ముబారక్ , పిప్పరి అనిత , బర్ల అర్చన కూడా పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో చిక్కిన డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్



**జగిత్యాల, డిసెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా మెట్ పల్లిడిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఏసీబీకి వలలో చిక్కా రు. మెట్ పల్లి డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ హాఫీజుద్దీన్ జగి త్యాల జిల్లా కథలాపూర్ మండలం ఇప్పపెల్లి గ్రామంనుండి మా మిడి చెక్కను కామారెడ్డి టౌన్ జిల్లాకుమార్చడానికి అభ్యంతరం లేని సర్టిఫికెట్ జారీచేయడంలో పల్లపు నరేష్ నుండిరూ. 4500 లంచండిమాండ్ చేశాడు.దీంతో నరేష్ ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో సోమవారం సాయంత్రం 4గంటలకురెక్కి నిర్వహించిన ఏసీబి అధికారులు మెట్ పల్లి పట్టణంలోని వెంకట్రావు పేటలో ఎండి హాఫ్ జుద్దీన్ ఇంట్లోఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్గాపట్టుకున్నారు.రసాయన పరీక్షల్లో రెండు చేతులు వేళ్ళు పాజిటివ్ రావడంతో కరీంనగర్ ప్రత్యేక న్యాయస్థానం ముందుహాజరు పరచడం జరిగిందని అధికారులు తెలిపారు.

# ఘనంగా రామడుగులో స్వామి శరణం అయ్యప్ప శరణం హరిహరసుత భావనపుత్ర భజనలతో మారు మ్రోగిన అయ్యప్ప పడిపూజ



**రామడుగు, డిసెంబర్16(పిసి డబ్ల్యూ న్యూస్):** రామడుగు మండల కేంద్రంలోని అష్టసఖి శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ మందిరంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో పదునట్టు మెట్లు దీపాలంకరణతో పడిపూజ కార్యక్రమం కన్నుల పండుగగా జరుపుకోవడం విశేషం. అయ్యప్ప భక్తుల ఆధ్వర్యంలో స్వామి అయ్యప్పప్రతిమనుభాజాబధంత్రీలతో స్వామి శరణు ఘోషతో ఊరేగింపుగా బయలుదేరి అయ్యప్ప సన్నిధి మెట్లకు చేరుకోవడం గ్రామంలోని భక్తులు అయ్యప్ప భక్తులకు పూల వర్షం కురిపించారు. ఈ పడిపూజ లో భాగంగా కరీంనగర్ వారి గురు స్వాములు హరిహర ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో పదినేట్టు దీపాలంకరణ చేపట్టారు. కాగా అయ్యప్పసేవాసమితిఆధ్వర్యంలో నూతన మందిర ఏర్పాటుకు పూనుకోవడంతో రామడుగు గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు స్వచ్ఛంద సేవ కార్యకర్త తోట కవిత కృష్ణలు గుడి నిర్మాణానికి 50వేల రూపాయలు ప్రకటించగా ఎడవల్లి శ్రీనివాస్ రెడ్డి మందిర నిర్మాణానికి గేటు (తలుపులు) ప్రకటించగా ఈ పడి పూజకు కడారి బీరయ్య అన్న ప్రసాదం చేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు మునీందర్ చారి పూరెళ్ళ రవీందర్ కుమారస్వామి ఐతర వేణి శ్రీనివాస్ తో పాటు మాజీ సర్పంచ్ చాడ శేఖర్ రెడ్డి వెంకటరమణారెడ్డి గంట్ల వెంకట్ రెడ్డి నాగి శేఖర్ కట్ట నాగరాజు మామిడి నరసయ్య శ్రీనివాస్ అక్కన్న భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కమిషనర్‌ను కలిసి నల్లబెల్లి నూతన ఎస్ఐ



**నర్సంపేట, డిసెంబర్ 16,(పీసీడబ్ల్యూ న్యూస్):** నల్లబెల్లి పోలీస్ స్టేషన్ నూతన ఎస్.ఐ గా బాధ్యతలు చేపట్టిన వి. గోవర్ధన్ సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ను మర్యాద పూర్వకంగా కలుసుకొని పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో వుంటూ, నీతి, నిజాయితీతో పనిచేయాలని పోలీస్ కమిషనర్ ఎస్.ఐ కి సూచించారు.

# బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి కోట్లాది రూపాయలు

- కాంగ్రెస్ పాలనలో ఒక్కరూపాయి కూడా ఇవ్వడం లేదు
- కాంగ్రెస్ నిర్లక్ష్యంతో కుంటుపడుతున్న గ్రామాలు, పట్టణాలు
- చిన్నచిన్న బిల్లులు చెల్లించటానికి కూడా కాంగ్రెస్ పేచీ : మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు



**హైదరాబాద్,డిసెంబర్16(పిసి డబ్ల్యూ న్యూస్):** బీఆర్ఎస్ పాలనలో పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమం పెట్టి ప్రతి నెల గ్రామాలకు 275 కోట్లు, పట్టణాలకు 150 కోట్లు ఇచ్చామని మాజీ మంత్రి తన్నీరుహరీశ్‌రావు అన్నారు. కానీ కాంగ్రెస్‌ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ఏడాది కాలంలో పల్లె, పట్టణ ప్రగతి కింద ఒక్క రూపాయి కూడా గ్రామపంచాయతీలకు ఇవ్వడం లేదని విమర్శించారు. గ్రామపంచాయతీలను కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం చేయడంతో తెలంగాణ పల్లెలకు పోతే చికన్ గున్యా వంటి వ్యాధులు వస్తాయని అమెరికా తన పౌరులను హెచ్చరించే స్థాయికి పరిస్థితి వెళ్లిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనినిబట్టి కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు తెలిసిపోతున్నదని మండిపడ్డారు. అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో భాగంగా సర్పంచులకు పెండింగ్ బిల్లులపై హరీశ్‌రావు ప్రశ్నలేవనెత్తారు. దీనికిగాను మంత్రి సీతక్క సర్పంచ్‌లకు చెల్లించాల్సిన బిల్లులు రూ.691 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. దీనిపై హరీశ్‌రావు మాట్లాడుతూ.. బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్నారు, కానీ చిన్న కాంట్రాక్టర్లకు సంవత్సరకాలం నుంచి 691 కోట్లు నిధులు ఇవ్వకుండా సర్పంచులు, ఎంపీటీసీలను ప్రభుత్వం గోస పెడుతున్నదని విమర్శించారు. చివరికి వారు గవర్నర్, మంత్రులను కలిసి మొరపెట్టుకున్నారని అయినా లాభం లేదని చలో అసెంబ్లీకి పిలుపునిస్తే వారిని అరెస్టు చేస్తున్నారని చెప్పారు. 'బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ పల్లెలు అద్భుతంగా కేసీఆర్ నాయకత్వంలో తీర్చిదిద్దబడ్డాయి. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమం పెట్టి ప్రతి నెల గ్రామాలకు 275 కోట్లు, పట్టణాలకు 150 కోట్లు ఇచ్చాం. కానీ కాంగ్రెస్‌ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ఏడాది కాలంలో పల్లె, పట్టణ ప్రగతి కింద ఒక్క రూపాయి కూడా గ్రామపంచాయతీలకు ఇవ్వకపోవడంతో ఈ సమస్య వచ్చింది. కేంద్ర ప్రభుత్వం దేశంలో ఉత్తమ గ్రామ పంచాయతీయల అవార్డులను ప్రకటిస్తే వాటిలో టాప్ 20లో 19 తెలంగాణ గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఈ ఘనత కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వానిది. ఆ రకంగా పల్లెలలను చేశాం. ప్రతి గ్రామపంచాయతీకి ట్రాక్టరు, ట్యాంకరు, ట్రాలీ, నర్సరీ, డంప్‌యార్డ్, వైకుంతధామం పెట్టి తెలంగాణ పల్లెలను దేశానికి ఆదర్శంగా నిలిపాం. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎస్ఎఫ్‌సీ నిధులు విడుదల కావడం లేదు, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఈజీఎస్ నిధులు, 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులను దారిమళ్లించారు. జీపీ జనరల్ ఫండ్స్.. వాళ్ల డబ్బులు వాళ్లు ఖర్చుపెట్టుకోవడానికి ఆర్థికశాఖ క్లియరెన్స్ ఇవ్వకపోవడంతో చెక్కులు పాసవకపోవడంతో నేడు సర్పంచులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చింది. అప్పులు చేసి, బంగారం కుదవపెట్టి పనిచేస్తే బిల్లులు ఇవ్వరా?.ఒక్క నవంబర్ నెలలో బడా కాంట్రాక్టర్లకు రూ.1200 కోట్ల బిల్లులు ఇచ్చారు. రూ.5 లక్షలు, రూ.10 లక్షల పనులు చేసిన చిన్న కాంట్రాక్టర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీల బిల్లులను చెల్లించకుండా పగబట్టి, కక్షతో వారిని ఇబ్బంది పెడుతున్నారు. గ్రామ పంచాయతీలకు క్రమంతప్పకుండా ఇవ్వాల్సిన నిధులు ఇవ్వకపోవడంతో తెలంగాణకు పోతే చికన్‌గున్యా వ్యాధులు వస్తున్నాయని అమెరికా తన పౌరులను హెచ్చరించే స్థితికి పరిస్థితి తీసుకొచ్చారు. దీనిని బట్టి పల్లెలను కాంగ్రెస్ సర్కార్ ఏవిధంగా నిర్లక్ష్యం చేసిందో అర్థమవుతుంది. ఇది మన రాష్ట్రానికే కాదు, మన దేశానికే అవమానం. మీ పాలన ఈ విధంగా ఉన్నది. సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు దిగిపోయి తొమ్మిది నెలలైనా ఇంకా వారికి జీతాలు చెల్లించలేదు. ఒకటో తేదీన జీతాలిస్తున్నమని గొప్పగా చెబుతరు.. కానీ జెడ్పీ చైర్మెన్లకు జెడ్పీటీసీలు, ఎంపీటీలకు ఇంప్పటికీ వారికి మూడు నెలల జీతాలు పెండింగ్‌లో ఉన్నాయి. వారికి స్పష్టమైన తేదీ చెప్పాలి. పంచాయతీ ఎన్నికలలోపు వారికి జీతాలు చెల్లించాలి. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో రాజీవ్‌గాంధీ తెచ్చిన 73, 74 రాజ్యాంగ సవరణ ప్రకారం, గ్రామపంచాయతీలను బలోపేతం చేస్తామన్నరు. క్రమంతప్పకుండా నిధులు విడుదల చేస్తామన్నారు. మాజీ సర్పంచులు, జెడ్పీటీసీలకు పింఛన్లు ఇస్తామన్నరు. అవేమీ చేయకుండా కనీసం జీతాలు కూడా ఇస్తాలేరు. వారి జీతాలు, పెండింగ్ నిధులను ఎప్పటిలోగా క్లియర్ చేస్తరో స్పష్టంగా చెప్పాలని' హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కాగా, సర్పంచుల పెండింగ్ బిలులపై ప్రభుత్వం సరైన సమాధానం ఇవ్వకపోవడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు.


# మృతుని కుటుంబాన్ని పరమర్శించిన వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్




**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** వేలేరు మండల కేంద్రానికి చెందిన మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వేలేరు మండల మాజీ ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్ సోమవారం వేలేరు మండల కేంద్రానికి చెందిన "కన్నెబోయిన రాజయ్య మృతిచెందగా.., ఈ విషయం తెలుసుకొని, వేలేరు మండల మాజీ ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్ గారు విషయం తెలుసుకొని వారి మృతికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ భౌతికకాయానికి నివాళ్లు అర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటానని భరోసాను కల్పించారు. వేలేరు గ్రామ శాఖ అధ్యక్షులు కేంద్రానికి "కన్నెబోయిన (కారం శ్రీనివాస్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్స న్ గారు అధ్యక్షులు గంగుల రణధీర్ రెడ్డి, నియోజక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం ఆలయాలకు మహర్దశ

- అభివృద్ధి పనులకు భారీగా నిధులు కేటాయింపు
- నిర్మాణానికి ప్రభుత్వం రూ.1.92 కోట్లు మంజూరు
- పునర్నిర్మాణానికి టెండరు ప్రక్రియ పూర్తి
- 2026లో జరిగే మహాజాతర నాటికి పనులు పూర్తి



**హైదరాబాద్,డిసెంబర్16(పిసి డబ్ల్యూ న్యూస్):** మేడారం సమ్మక్క, సారలమ్మ ఆలయాల పునర్నిర్మాణానికి టెండరు ప్రక్రియ పూర్తయ్యింది. త్వరలో పనులు ప్రారంభం కానున్నాయి. 2026లో జరిగే మహాజాతర నాటికి పనులు పూర్తి చేయాలని అధికారులు పట్టుదలగా ఉన్నారు. ఈ నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.1.92 కోట్లు మంజూరు చేసింది. దీంతో పనులు వేగంగా జరుగుతాయని అధికారులు చెబుతున్నారు. 1971లో దేవాదాయశాఖ వనదేవతలిద్దరికీ ఆలయాలు నిర్మించింది. అవి చిన్నగా ఉండటం, ప్రస్తుతం భక్తుల రాక పెరగడంతో పూజా కార్యక్రమాలకు ఇబ్బందిగా మారింది. దీంతో నూతన నిర్మాణాలు చేపట్టాలని పూజారులు ప్రభుత్వాన్ని కోరుతూ వస్తున్నారు. దీనిపై దృష్టిసారించిన దేవాదాయశాఖ.. ఈ ఏడాది మహాజాతర ముగిసిన తర్వాత మార్చిలో ఆలయ పునర్నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. ఈ నేపథ్యంలో.. నవంబరులో రూ.1.92 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. ఈ నెల 12న టెండరు ప్రక్రియ ముగిసింది. త్వరలోనే పనులు ప్రారంభించి మహాజాతర కంటే ముందే నిర్మాణం పూర్తి చేస్తామని.. మేడారం ఆలయ కార్యనిర్వహణాధికారి స్పష్టం చేశారు. మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర.. దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతర. రెండేళ్లకోసారి జరిగే ఈ వనదేవతల జాతరకు లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. గతంలో కేవలం జాతర సమయంలోనే భక్తులు వచ్చేవారు. కానీ ఇప్పుడు నిత్యం వేల మంది అమ్మవార్ల దర్శనం కోసం వస్తున్నారు. మేడారంలోని దేవతల గద్దెల ప్రాంగణం విస్తరణకు మాస్టర్ ప్లాన్ రూపొందనుంది. నాలుగు దశాబ్దాల కిందట దాతలు నిర్మించిన గద్దెల ప్రాంగణమే ఇప్పటికీ అందుబాటులో ఉంది. జాతరకు ముందు అప్పుడప్పుడు మార్పులు, చేర్పులు చేస్తున్నారు. కానీ శాశ్వతంగా అభివృద్ధి చేయడం లేదు. గద్దెల ప్రాంగణం వద్ద ఎలాంటి మార్పులు చేయకపోవడంతో.. జాతర సమయంలో భక్తుల నియంత్రణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్పటికే మేడారం వెళ్లే రహదారుల అభివృద్ధికి రూ.17.50 కోట్లు, గెస్ట్ హౌస్‌ల నిర్మాణాలకు రూ.3.50 కోట్లు మంజూరు చేసి.. పనులు చేపట్టారు. తాజాగా.. వనదేవతల గద్దెల ప్రాంగణంలో భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళికలు రూపొందినట్లు అధికారులు చెబుతున్నారు. సమ్మక్క, సారలమ్మ అమ్మవార్లను దర్శించుకొనేందుకు పస్రా, చింతల్, కొండాయి, తాడ్వాయి మీదుగా మేడారంలో ప్రవేశించి.. గద్దెల ప్రాంగణానికి చేరుకొనేందుకు వీలుగా రోడ్ల నిర్మాణానికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు.

# అసెంబ్లీ జరుగుతున్నప్పుడు విధాన ప్రకటనలా

- భట్టి ప్రకటనలపై కెటిఆర్ అభ్యంతరం

**హైదరాబాద్,డిసెంబర్16(పిసి డబ్ల్యూ న్యూస్):** అసెంబ్లీ జరిగే సమయంలో విధాన పరమైన ప్రకటనలు అసెంబ్లీ ఆవరణలో చేయొద్దని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అసెంబ్లీ లాబీ వద్ద చిట్ చాట్ లో కేటీఆర్ మాట్లాడుతూ.. అసెంబ్లీ జరిగే సమయంలో విధాన పరమైన ప్రకటనలు బయట చేయొద్దని తెలిపారు. అసెంబ్లీ సమయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పై బయట మాట్లాడారని తెలిపారు. ఇది ఎంత వరకు సబబు అని స్పీకర్ ను ప్రశ్నించామన్నారు. వారు చేస్తే తప్పుకాదు.. అదేపని మేము చేస్తే తప్పా? అని ప్రశ్నించారు. ప్లే కార్డులు తేవద్దు అంటున్నారని మండిపడ్డారు. ఫోటోలు తీయొద్దు అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే లకు ప్రవేశం లేదు అంటున్నారని అన్నారు. గతంలో కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు.. కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యేలు మొత్తం ఇక్కడే తిరిగేవారని కేటీఆర్ గుర్తుచేశారు. 2009–14 వరకు అసెంబ్లీలో తప్పుదోవ పట్టిస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పీకర్ ప్రివిలేజ్ మోషన్ ఇచ్చాము. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మీద జరుగుతున్న పరాజితం.. ఒడిపోయాన కాంగ్రెస్ అభ్యర్థులను వేదికలపై కూర్చోబెడుతున్నారని మండిపడ్డారుద. దీనిపై చర్య తీసుకోవాలని కోరామన్నారు. లాగచర్ల రైతుల అంశంపై చర్చకు అవకాశం ఇవ్వాలని కోరామని తెలిపారు. అప్పుల విషయంలో తప్పులు చెబుతున్నారని మండిపడ్డారు. ఆర్బీఐ రూ.3 లక్షల 90 వేలా కోట్లు అంటే, ప్రభుత్వమెమో రూ.6 లక్షల 90 వేలా కోట్లు అంటున్నారని , ఇది తప్పన్నారు. దీనిపై ప్రివిలేజ్ మోషన్ ఇచ్చామన్నారు. ఇది కూడా సభలో చర్చకు అనుమతి ఇవ్వాలని కోరామని చిట్ చాట్ లో కేటీఆర్ వివరించారు.



# గురుకులాలంటేనే కేసీఆర్ గుర్తుకొస్తారు

- సమస్యలపై చర్చించాలంటే పారిపోతున్న కాంగ్రెస్
- కాంగ్రెస్ వద్ద సరైన లెక్కలు కూడా లేవు : మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



**హైదరాబాద్,డిసెంబర్16(పిసి డబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద స్కూళ్లపై సరైన లెక్కలు కూడా లేవని, స్కూళ్లలో జీరో ఎన్‌రోల్‌మెంట్‌పై చర్చించాలని కోరామని, విద్యాల యాలపై తమ ప్రశ్నను చర్చకు అనుమతించలేదని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. గురుకులాలు అంటే ఈ ప్రభుత్వానికి కేసీఆర్‌నే కనిపిస్తున్నారని తెలిపారు. కేసీఆర్ హయాంలో ఏర్పాటు చేసిన గురుకులాల్లో 5 లక్షల మంది చదువుతున్నారని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ప్రభుత్వ స్కూళ్ల లో ఈ ఏడాది 2 లక్షల మంది తక్కువగా చేరారని పేర్కొన్నారు. దీనిపై ప్రభుత్వం ఎందుకు ఆలోచించడం లేదని ప్రశ్నించారు. కేవలం 10 మంది విద్యార్థులున్న దాదాపు 4 వేల స్కూళ్లు ఉన్నాయని చెప్పారు. 10 మందికి లోపు విద్యార్థులున్న స్కూళ్ల టీచర్లను వేరే చోటికి బదిలీ చేస్తున్నారని మండిపడ్డారు. దాదాపు 6 వేల స్కూళ్లు మూసివేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అన్నారు. కేసీఆర్ హయాంలో విద్యార్థులకు మార్నింగ్ బ్రేక్‌పాస్ట్ ఇచ్చామని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ఈ ప్రభుత్వం మార్నింగ్ బ్రేక్‌ఫాస్ట్ ఎత్తిసిందని అన్నారు. విషా హారం, కుక్క, పాముకాట్లతో గురుకులాల్లో విద్యార్థులు చనిపో తున్నారని సబితా ఇంద్రారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వీటిపై అసెంబ్లీలో బీఆర్ఎస్ అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం పారిపో యిందని అన్నారు. అటు అసెంబ్లీలో.. ఇటు బయట ప్రభుత్వం సమాధానం చెప్పడం లేదని విమర్శించారు. మేం స్కూళ్లకు వెళ్లి చూస్తామంటే కూడా అనుమతించడం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యారంగం నిర్వీర్యమైందని పేర్కొన్నారు. విద్యారం గానికి సంబంధించి కాంగ్రెస్ 20 హామీలు ఇచ్చిందని తెలిపా రు. కానీ ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని చెప్పారు. మూసివేయాలని చూస్తున్న స్కూళ్లపై రాష్ట్ర ప్రభుత్వం సమీక్షించాలని సూచించారు.